RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 26 ఫిబ్రవరి 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:226

# తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు

## శాశ్వత భవనాలుప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్ మరియు ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఞ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు.అలాగే రెండవ విడతలో శిధిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు."ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి" అన్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు. స్టాంప్స్ ఞ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునీకీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.





సీపీపీ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ , దేశ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిసి, వచ్చే నెల 5న హైదరాబాద్‌లో జరగనున్న నా కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించాను.వారు ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించి తమ ఆశీస్సులు అందించడం ఆనందంగా ఉంది.భట్టి విక్రమార్క అన్నారు.

# సీఎం రేవంత్ తో అడోబ్ సీఈవో భేటి



హైదరాబాద్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, యువతకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడోబ్ సీఈఓ, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ తో చర్చించారు.

హైదరాబాద్ లో శంతను నారాయణ్ ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులు, అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి ముఖ్యమంత్రి తో చర్చించారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో తెలంగాణను శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు, ప్రముఖ సంస్థలను ఆకర్షించడానికి సరైన ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరం ఉందని సమావేశంలో ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఏఐలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆర్థిక వ్యవస్థపై చూపించే ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై శంతను నారాయణ్ తో ముఖ్యమంత్రి చర్చించారు. సాంకేతిక రంగంతో పాటు తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు.

## సీఎం రేవంత్ ను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని



హైదరాబాద్ హైదరాబాద్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అత్తాకోడళ్లను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై సీఎం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో పార్టీకి లభించిన ప్రజాభిమానం, స్థానిక నాయకత్వం సమష్టి కృషి ఫలితమే ఈ విజయమని సీఎం ప్రశంసించారు. పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సీఎం కి వివరించారు. ప్రగతి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు సీఎం సానుకూలంగా స్పందించారు.

# తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలి-మంత్రి వాకిటి శ్రీహరి







కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలం-మంత్రి వాకిటి శ్రీహరి2026-2027 ఏడాదికిగాను పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షసమీక్ష నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి, పాల్గొన్న డెయిరీ డెవలప్‌మెంట్ రాష్ట్ర చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈఁఅ, డైరెక్టర్ గోపీ, ఉన్నతాధికారులుపాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం-మంత్రి వాకిటి శ్రీహరిబడ్జెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండి-మంత్రి వాకిటి శ్రీహరిఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించండి-మంత్రి వాకిటి శ్రీహరిపశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోండి-మంత్రి వాకిటి శ్రీహరిపశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలి-మంత్రి వాకిటి శ్రీహరిఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుంది-మంత్రి వాకిటి శ్రీహరిఅందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలి-మంత్రి వాకిటి శ్రీహరిఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి-మంత్రి వాకిటి శ్రీహరిఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం-మంత్రి వాకిటి శ్రీహరితెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు ఞ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2026-2027 ఏడాదికిగాను పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి బడ్జెట్ ప్రతిపాదనలపై సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బడ్జెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈఁఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన సర్పంచ్ మధు రామేశ్వర్,



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 25(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలంలోనీ, సయ్యద్ పటేల్ దర్గా వద్దపవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పర మత సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ మర్పల్లి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్ మధు రామేశ్వర్, మర్పల్లి ముస్లిం సహోదరులు ,స్థానిక మర్పల్లి మండల కేంద్రంలోనీ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభ పతి గడ్డం ప్రసాద్ కుమార్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు



## రాంప్ ద్వారా మహిళలకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణ మద్దతు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 :** రాంప్ మహిళా త్వరణ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎం. ఎస్. ఎం. ఈ. లకు నిర్మాణాత్మక వ్యాపార త్వరణం మద్దతును అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య లతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళ వ్యవస్థాపకులకు ఐ టి ఈ – సి విభాగం, వీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు, భారత ఎంఎస్ఎమ్ఈ మంత్రిత్వ శాఖ మద్దతుతో రాంప్ ద్వారా మహిళల నేతృత్వంలోని సంస్థలు, ఎంఎస్ఎమ్ఈ నిర్మాణాత్మక వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. 2 సంవత్సరాల ఈ కార్యక్రమం ఎంపిక చేసిన మహిళా వ్యవస్థాపకులకు వ్యాపార వృద్ధిని వేగవంతం చేసేందుకు, వారి ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం అందిస్తుందని తెలిపారు. వస్త్రాలు,ఆహార ప్రాసెసింగ్, తయారీ,హస్త కళలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలోని సంస్థలు, వ్యాపార నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి అభివృద్ధి, వైవిధ్యేకరణ, బ్రాండింగ్, మార్కెట్ ఆక్సెస్, క్రెడిట్ లింకేజ్ లకు నిపుణుల మార్గదర్శకత్వంలో మద్దతు అందించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమం అనంతరం ఆసక్తి గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎం నాన్ ఫామ్ సారయ్య, వి హబ్ సంచాలకులు జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఉహా, డా. సల్మాన్, అబిద్, శ్రీకర్,ఈ డి సి ప్రశాంత్ పాల్గొన్నారు.



## భీమన్నను దర్శించుకున్న యాంకర్ సుమ



**ప్రజాబలం దినపత్రిక వేములవాడ ఫిబ్రవరి –25** వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని ప్రముఖ సినీ యాంకర్ సుమ కనకాల బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనం గావించగా, ఆలయ సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక కార్యక్రమానికి హాజరైన ఆమె భీమేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నునుగొండ రాజేందర్, నరాల రాజు, అర్చకులు చందు, శరత్ ఉన్నారు.

## నూకలమర్రి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**ప్రజాబలం దినపత్రిక వేములవాడ రూరల్ (ఫిబ్రవరి–25 )**వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలం అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రవేశపెట్టిన మోడీ గిఫ్ట్ గా విద్యార్థులకు బుధవారం రోజున సైకిళ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీగా బండి సంజయ్ మన ప్రాంతం అభివృద్ధి కోసం అనునిత్యం తనదైన శైలిలో కష్టపడుతున్నారని ఇటీవల ఏరియా ఆసుపత్రి కి రెండు కోట్ల రూపాయలు విడుదల చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ , నూకలమర్రి సర్పంచ్ జుట్టు నరేష్, వార్డు మెంబర్లు కొమ్ము రణధీర్, మాజీ ఎంపీపీ బండ మల్లేశం, ఎదురుగట్ల సర్పంచ్ కటారి సంధ్య తిరుపతి, నమిలిగొండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ ,మండల కార్యదర్శి వనపర్తి పరుశరాములు,తోట శేఖర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చున్న కేటీఆర్

మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 25 నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు.మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి.కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.

## బీసీలపై అగ్రకులాల దాడులు ఆపకపోతే తిరుగుబాటు తప్పదు

### రజకులపై దాడి జరిపిన వారిని వెంటనే 8 మందిని అరెస్టు చేసి జైలుకు పంపాలి కఠిన శిక్ష విధించాలి జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నేతృత్వం లో బిసి బృందం పర్యటన



హైదరాబాద్ ఫిబ్రవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );రోజురోజు రాష్ట్రంలో బీసీలపై అగ్ర కులాల దాడులు దౌర్జన్యాలు పెరిగాయని వీటిని అరికట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని లేకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన జరుగుతుందని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.నాగర్కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా అగ్రకులాల దాడులలో రెండు నెలల పసిపాప మృతి ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్న నేపథ్యంలో, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని కోరుతూ బీసీ ఉద్యమ నేత ఆర్. కృష్ణయ్య జిల్లాలో నిన్న పర్యటించారు. ఈసందర్భంగా నాగర్ కర్నూల్ లో బాధితులు జరుపుతున్న దీక్షను 14 బి.సి సంఘాల నాయకులూ 200 మంది నాయకులూ కార్యకర్తలు 40 కార్లలో వెళ్ళి బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై తక్షణమే నిష్పాక్షిక, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఈ దారుణమైన క్రూరమైన సంఘటన చుస్తే గతంలో కారంచేడు, చుండూరు, నీరుకొండ దుర్ఘటనలు గుర్తుకొస్తున్నాయన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ పెద్ద ఎత్తున ఏకమై ఉద్యమించే ఎదురు తిరిగే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో నిన్న ఆర్. కృష్ణయ్య మరియు బి.సి సంఘ నాయకులూ స్వయంగా నాగర్కర్నూల్కు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యుల వేదనను తెలుసుకుని సంఘీభావం ప్రకటించిన వారు "చిన్నారి ప్రాణం కోల్పోయిన ఈ విషాదాన్ని సాధారణ ఘటనగా చూడరాదు. ఇది రాక్షస చర్య ఇది సమాజ మనస్సాక్షిని కదిలించిన సంఘటన" అని విమర్శించారు.ఈ ప్రతినిధి వర్గంలో ర్యాగ అరుణ్ కుమార్, నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, సతీష్, రాందేవ్, భీం రాజు, శివ కుమార్ యాదవ్, అంజి గౌడ్ తదితర నాయకులూ పాల్గొన్నారు.

## ఒడిశా విజిజెన్స్ కు చిక్కిన భారీ అవినీతి తిమింగళం

## సుమారు 4 కోట్ల నగదును స్వాధీనంభువనేశ్వర్



ఫిబ్రవరి 25 ఒడిశాలో భారీ అవినీతి తిమింగళం చిక్కింది. ఒడిశా విజిజెన్స్ చేపట్టిన ట్రాప్ ఆపరేషన్.. భారీగా నగదును పట్టించింది. కటక్ సర్కిల్‌లోని మైన్స్ శాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ దేబబ్రత మోహంతి ఇంట్లో తనిఖీలు చేసిన విజిలెన్స్ శాఖ షాక్‌కు గురైంది. ఆ ఇంటి నుంచి సుమారు 4 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. భువనేశ్వర్‌లో ఉన్న అతని ఫ్లాట్ నుంచి బుధవారం ఉదయం ఆ డబ్బును సీజ్ చేశారు. వాస్తవానికి మోహంతిని మంగళవారం ట్రాప్ చేసి పట్టుకున్నారు. ఓ బొగ్గు వ్యాపారి లైసెన్స్ కోసం అతను 30 వేల లంచం తీసుకున్నాడు.ఆ క్రమంలో అతన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. అయితే అతనికి చెందిన పలు లొకేషన్లలో అధికారులు సోదాలు చేపట్టారు.పాటియాలోని శ్రీవిహార్‌లో ఉన్న నేచర్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్‌తో పాటు భద్రక్ జిల్లాలో ఉన్న మాతసాహి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. అయితే ప్రస్తుతం అతను నివాసం ఉంటున్న ఫ్లాట్ నుంచి కళ్లు చెదిరే రీతిలో డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ట్రాలీ బ్యాగులు, అల్మిరాల్లో ఆ డబ్బును దాచినట్లు గుర్తించారు. సీజ్ చేసిన డబ్బును అధికారులు ఇంకా లెక్కిస్తున్నారు. నిందిత ఆఫీసర్ రూమ్‌లో నుంచి రెండు లక్షల నగదు సీజ్ చేశారు. భువనేశ్వర్‌లో ఉన్న పహలాలోని రెండు అంతస్తుల బిల్డింగ్ తో పాటు ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

# ఏపీలో బీసీ రిజర్వేషన్లు

విజయవాడ, ఫిబ్రవరి 25, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. శాసనసభలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలతోపాటు ఆహార పౌరసరఫరాలశాఖకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రాంట్ల కోసం అభ్యర్థనపై చర్చ తర్వాత చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే పై ఎంతో నమ్మకంతో ఓట్లేసి గెలిపించారు. ఆ నమ్మకాన్ని కాపాడుకోవాలి. వైసీపీ హయాంలో బీసీ రిజర్వేషన్లు 33 శాతం నుంచి తగ్గించారు. మళ్లీ వాటిని పెంచడానికి ఏకసభ్య కమిషన్ వేశాం. నివేదిక రాగానే చట్టం చేసి అమలుచేస్తాం. బీసీల రక్షణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేశాం. వారిచ్చే నివేదికను అమలు చేస్తాం. బీసీ వర్గాల్లోని కొందరు తమను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలని కోరారు. వాటిని కేంద్రానికి పంపాం అని తెలిపారు.బలహీనవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తాం. ప్రజాప్రతినిధులు ఏ పనిచేసినా, దాని ద్వారా బలహీనవర్గాల్ని ఎంతవరకు ఆదుకుంటున్నామన్న సంగతి దృష్టిలో ఉంచుకోవాలి. ఇది బలహీనవర్గాల ప్రభుత్వం. వారికి అన్నివిధాలా అండగా ఉంటాం అని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ 1996'97లో తొలిసారిగా టీడీపీ ప్రభుత్వమే తెచ్చింది. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దాన్ని కాపాడలేకపోయాయి. సుప్రీంకోర్టు అనుమతివ్వడంతో మళ్లీ ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దామాషా ప్రకారం సామాజిక న్యాయం చేశాం అని తెలిపారు.

తమ్ముళ్ల నిరాశ...

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు అసంతృప్తి, అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా కేసులకు భయపడకుండా అప్పటి ప్రభుత్వాన్ని ఎదిరించిన వారికి నేడు అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు కూడా గుర్తింపు లేదని కార్యకర్తలు వాపోతున్నారు. మాజీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి కూడా చంద్రబాబు, లోకేశ్ లు కేవలం పాలనపై దృష్టి పెట్టకుండా పార్టీ క్యాడర్ గురించి ఆలోచిస్తే మంచిదని ఇటీవల ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అనేక మంది పార్టీకి చెందిన కార్యకర్తల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఇతర పార్టీల నుంచి ఎన్నికలకు ముందు వచ్చిన వారికి ఉన్న గుర్తింపు గత ఐదేళ్లు జెండా మోసిన వారికి ఎక్కడుందంటూ సోషల్ మీడియాలో క్యాడర్ ప్రశ్నిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ అభిమానిని అని చెప్పుకుని ముందు వరుసలో నిలబడిన చాలామంది అధికారంలో ఉండగా దూరం అవుతున్నారు. అంతే కాదు వారంతా టీడీపీ అని చెప్పుకునేందుకు ఇష్టపడటం లేదు. 2014 లో పార్టీ పిలుపు అందుకొని సమైక్య రాష్ట్రం కోసం పోరాటం, విభజిత ఆంధ్ర ప్రదేశ్ లో కేసీఆర్ ను సోషల్ మీడియాలో ఉతికి ఆరేయడం, జగన్ బ్యాచ్ దృష్టిలో పడి వాళ్ళ అరాచకాలను ఎదుర్కోవడానికి అనేక తిప్పలు పడ్డ వారంతా నేడు సైలెంట్ అయ్యారు. వారిని స్థానిక ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడంతో పాటు వైసీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్య ఇవ్వడాన్ని కూడా తప్పుపడుతున్నారు. కార్యకర్తల సమావేశంలో తాము చంద్రబాబుతో నేరుగా ఫిర్యాదు చేయాలన్నా కొందరు అడ్డుకుంటున్నారంటున్నారు.2014 నుండి టీడీపీ ప్రభుత్వం లో ఏమాత్రం ప్రతిఫలం ఆశించకుండా పనిచేసిన వారు నేడు నాయకత్వానికి కనిపించకుండా పోవడం పట్ల ఆవేదన చెందుతున్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసుకుని మరీ పార్టీని ముందుకు నడిపించినా అధికారంలోకి వచ్చినా ఏ మాత్రం ప్రయోజనం లేదని అంటున్నారు. 2019 చాప కింద నీరులాగా ప్రజల్లో నెగటివ్ టాక్ తో టీడీపీ ఓడిపోయింది. అయిదేళ్లు పార్టీ కోసం నిలబడిన వాళ్ళకు కేసులు , అప్పులు మిగిలాయన్న ఆవేదన వారిలో కనపడుతుంది. పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో త్యాగాలు చేసిన కార్యకర్తలు, అభిమానులు కనుమరుగు అయిపోయారని వారు నెట్టింట ఆవేదన చెందుతున్నారు. అగ్రనేతల దృష్టిలో ఉన్న కొద్ది మందికి కార్పోరేషన్ల పదవులు దక్కాయని, మిగిలిన వారికి రిక్త హస్తాలు చూపుతున్నారంటున్నారు. మరి తమ్ముళ్ల ఆవేదన ఇప్పటికైనా పార్టీ అగ్రనాయకత్వం చెవికి చేరుతుందా? లేదా? అన్నది చూడాలి.

# మూడేళ్ల ముందు నుంచే లెక్కలు

గుంటూరు, ఫిబ్రవరి 25, ఆంధ్రప్రదేశ్ లో 2029 ఎన్నికలు ఇంకా మూడు సంవత్సరాల దూరంలో ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీల్లో ఇప్పటి నుంచే చురుకుదనం కనిపిస్తోంది. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ , ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , అలాగే కూటమిలో భాగమైన జనసేన పార్టీ తమ తమ స్థాయిలో వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజాభిప్రాయాన్ని తమవైపు తిప్పుకునేందుకు ప్రతి పార్టీ వేర్వేరు మార్గాలను అనుసరిస్తోంది.ప్రస్తుతం అధికార కూటమిలో కీలక పాత్ర పోషిస్తున్న నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పథకాల అమలుపై దృష్టి పెట్టారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిని బలోపేతం చేసి, ప్రజలకు ప్రత్యక్ష లాభాలు చేకూరేలా కార్యక్రమాలు చేపడితే అది ఎన్నికల సమయంలో తమకు అనుకూలంగా మారుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు.ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిప్రజా సమస్యలపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాల్లో లోపాలను ఎత్తిచూపుతూ, తమ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తుచేస్తున్నారు. గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసి, తిరిగి ప్రజల్లో నమ్మకం పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ అంతర్గత వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం ద్వారా 2029లో బలంగా పోటీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.జనసేన పార్టీకి నాయకత్వం వహిస్తున్న పవన్ కళ్యాణ్ యువత, మధ్యతరగతి వర్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ, పార్టీ బలాన్ని పెంచే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. భవిష్యత్తులో రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయో చెప్పడం కష్టం అయినప్పటికీ, జనసేన తన ప్రాతినిధ్యాన్ని పెంచుకోవాలని చూస్తోంది.ఏ పార్టీ ముందుందనే ప్రశ్నకు ఇప్పుడే స్పష్టమైన సమాధానం చెప్పడం కష్టమే. ఎన్నికల ఫలితాలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, నాయకత్వంపై ప్రజల అభిప్రాయం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. అలాగే యువ ఓటర్ల పాత్ర కూడా 2029 ఎన్నికల్లో ప్రధానంగా ఉంటుంది.రాజకీయంగా చూస్తే ప్రతి పార్టీ తన బలం, బలహీనతలను విశ్లేషించుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పని చేసే పార్టీకి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఇంకా ఎన్నికలకు సమయం ఉన్నప్పటికీ, ఇప్పటి చర్యలు భవిష్యత్తు ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2029లో ఏ పార్టీ ముందుంటుందో చెప్పడానికి సమయం ఇంకా ఉంది, కానీ సన్నాహాలు మాత్రం వేగంగా కొనసాగుతున్నాయి.

# 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్

విశాఖపట్టణం, ఫిబ్రవరి 25, విశాఖపట్నంలో 11 బిలియన్ డాలర్ల విలువైన ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందనే వార్త రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అంత పెద్ద స్థాయిలో పెట్టుబడి వస్తే నిజంగా మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయా అనే ప్రశ్న తల్లిదండ్రులలో, యువతలో సహజంగానే వస్తోంది. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని ప్రచారం జరుగుతోంది.డేటా సెంటర్ అంటే పెద్ద మొత్తంలో సమాచారాన్ని నిల్వ చేయడం, ప్రాసెస్ చేయడం, నిర్వహించడం కోసం ఏర్పాటు చేసే సాంకేతిక వసతి. ఏఐ ఆధారిత కేంద్రం అంటే మెషిన్ లెర్నింగ్ , క్లౌడ్ కంప్యూటింగ్, హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక సేవలను అందించే స్థలం. ఇలాంటి ప్రాజెక్టు వస్తే నిర్మాణ దశలోనే వేలాది మందికి తాత్కాలిక ఉపాధి లభిస్తుంది. సివిల్ పనులు, ఎలక్ట్రికల్, సెక్యూరిటీ, లాజిస్టిక్స్ రంగాల్లో స్థానికులకు పని దొరకవచ్చు.అయితే శాశ్వత ఉద్యోగాల విషయంలో వాస్తవ పరిస్థితి కొంచెం భిన్నంగా ఉంటుంది. డేటా సెంటర్లలో పనిచేసే సిబ్బంది ఎక్కువగా టెక్నికల్ నైపుణ్యాలు కలిగినవారే. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, డేటా సైంటిస్టులు వంటి ప్రత్యేక శిక్షణ పొందినవారికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. కాబట్టి మన పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే సంబంధిత విద్య, నైపుణ్యాలు ఉండాలి. కేవలం ప్రాజెక్టు రావడం మాత్రమే సరిపోదు.ఇంకా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇలాంటి భారీ పెట్టుబడులు నగర అభివృద్ధికి దోహదం చేస్తాయి. రోడ్లు, విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. దీని వల్ల ఇతర ఐటీ కంపెనీలు కూడా విశాఖపట్నం వైపు ఆకర్షితమయ్యే అవకాశం ఉంది. ఐటీ ఎకోసిస్టమ్ ఏర్పడితే పరోక్షంగా మరిన్ని ఉద్యోగాలు సృష్టించబడతాయి. హోటళ్లు, రవాణా, రెంటల్ హౌసింగ్ వంటి రంగాలు కూడా లాభపడతాయి.అయితే ఈ ప్రాజెక్టు నిజంగా ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎంతకాలంలో పూర్తి అవుతుంది, ఎంతమందికి ప్రత్యక్ష ఉద్యోగాలు ఇస్తుంది వంటి అంశాలు అధికారిక ప్రకటనలపై ఆధారపడి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో పెద్ద మొత్తాల పెట్టుబడులు ప్రకటించినా, అవి దశలవారీగా అమలు అవుతాయి. కాబట్టి వాస్తవ లాభాలను అంచనా వేయాలంటే స్పష్టమైన వివరాలు అవసరం.మొత్తంగా చూస్తే, 11 బిలియన్ డాలర్ల ఎఐ డేటా సెంటర్ విశాఖపట్నానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టే. ఇది అవకాశాల తలుపులు తెరవగలదు. కానీ మన పిల్లలకు మంచి ఉద్యోగాలు రావాలంటే వారికి సరైన విద్య, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ అవసరం. ప్రభుత్వంతో పాటు విద్యాసంస్థలు, యువత కలిసి ముందడుగు వేస్తే ఈ పెట్టుబడి నిజంగా ఉపాధి అవకాశాలుగా మారే అవకాశం ఉంది.

# ఆదర్శంగా ఎమ్మెల్సీ

విజయవాడ, ఫిబ్రవరి 25, ఆంధ్రప్రదేశ్ శాసనసభ.. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అత్యున్నత వేదిక. కానీ, దురదృష్టవశాత్తూ అది ఇప్పుడు 'గిఫ్ట్ కూపన్ల' కోసం ప్రజాప్రతినిధులు ఎగబడే సంతగా మారిందా? అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రానికి దిశానిర్దేశం చేయాల్సిన నేతలు, లక్ష రూపాయల ఉచిత వోచర్ల కోసం చేతులు చాచడం చూస్తుంటే.. ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. ఈ చీకటి రాజకీయంలో ఒకే ఒక్కడు, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, అందరికీ ఆదర్శంగా నిలిచారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. కొత్త అప్పు పుడితేనే పాత అప్పుకు వడ్డీ కట్టే దుస్థితి. సామాన్యుడిపై పన్నుల భారం, నిరుద్యోగుల ఆకలి కేకలు, పెండింగ్‌లో ఉన్న సంక్షేమ ఫలాలు.. ఇన్ని సమస్యల మధ్య అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజాప్రతినిధులందరికీ తలా రూ.1,00,000×× విలువైన షాపింగ్ కూపన్లు పంచడం ఏ రకమైన పరిపాలన?ప్రభుత్వ ఖజానా అంటే పాలకుల సొంత ఆస్తి కాదు, అది సామాన్య పౌరుడు చెమటోడ్చి కట్టిన పన్ను డబ్బు. ఆ డబ్బుతో ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు లక్షల రూపాయల 'నజరానాలు' ఇవ్వడం అనైతికం మాత్రమే కాదు, అప్రజాస్వామికం కూడా.అసెంబ్లీలో అడుగుపెట్టిన వారిలో అత్యధికులు వందల కోట్ల ఆస్తులున్న వారే. వారి కార్లు, వారి విలాసాలు, వారి జీవనశైలి సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉంటాయి. అలాంటి వారు కూడా, ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే లక్ష రూపాయల వోచర్ కోసం క్యూ కట్టడం చూస్తుంటే.. వారి ఆశకు అంతం లేదా అనిపిస్తోంది. సొంతంగా లక్ష రూపాయల వస్తువులు కొనుక్కునే స్తోమత వీరికి లేదా? రాష్ట్రం కష్టాల్లో ఉన్నప్పుడు 'మాకు ఈ వోచర్లు వద్దు, ఆ డబ్బును పేదలకో, పాఠశాలలకో ఖర్చు చేయండి' అని చెప్పే దమ్ము ఒక్కరికైనా ఉందా?అందరూ ఆశకు దాసోహమన్న వేళ, గురుమూర్తి మాత్రం తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేదు. చేతికి అందిన కూపన్‌ను నిర్మొహమాటంగా తిరస్కరించి, వెనక్కి ఇచ్చేసి.. రాజకీయ యవనికపై ఆదర్శంగా నిలిచారు. "రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇలాంటి అనవసర వ్యయాలు ఎందుకు? ప్రజల సొమ్ముతో మాకు విలాసాలు అవసరమా?" ఆయన అడిగిన ఈ ఒక్క ప్రశ్న.. మిగిలిన ప్రజాప్రతినిధుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఆయన తిరస్కరించింది కేవలం ఒక కూపన్‌ను మాత్రమే కాదు, వ్యవస్థలో వేళ్లూనుకుపోయిన 'అవినీతి', 'అనవసర వ్యయ' సంస్కృతిని!ఈ ఉదంతం ద్వారా పాలకపక్షం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. అసలు బడ్జెట్ సమావేశాల పేరిట ఇలాంటి కూపన్ల సంస్కృతిని ప్రవేశపెట్టడం వెనుక ఉద్దేశం ఏమిటి? ప్రజాప్రతినిధులను సంతృప్తి పరచడమే పాలన అని భావిస్తున్నారా? 200 మందికి పైగా సభ్యులకు లక్ష రూపాయల చొప్పున అంటే.. కోట్ల రూపాయల ప్రజాధనం గాలిలో కలిసిపోయింది. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పుడు పొదుపు పాటించాల్సింది పాలకులు. కానీ ఇక్కడ వేలితో చూపిస్తూ, నోటితో పొదుపు మంత్రాలు చదువుతూ.. చేతులతో మాత్రం ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారు.బొర్రా గోపిమూర్తి కేవలం ఒక ఎమ్మెల్సీ మాత్రమే కాదు, ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శ పాఠం. ఆయన చూపిన బాటలో నడవడానికి ఏ ఒక్క ఎమ్మెల్యేకైనా మనసు వస్తుందా? ప్రజాధనాన్ని కాపాడటమే అసలైన దేశభక్తి అని ఆయన నిరూపించారు.

# ఏపీలో కొత్త సోలార్ పార్కు

అనంతపురం, ఫిబ్రవరి 25, ఏపీలో కొత్త సోలార్ పార్కు ఏర్పాటు కానుంది, శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో 200 మెగావాట్ల సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చింది. యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ ఈ సోలార్ పవర్ పార్కు ఏర్పాటు చేయనుంది. పరిగి మండలం బీచుగానిపల్లితో పాటుగా ఆ సమీప గ్రామాలలో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో సోలార్ పార్క్ ఏర్పాటు కానుంది. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలో 200 మెగావాట్ల సోలార్ పవర్ పార్కు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.1200 కోట్లతో యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ ఈ సోలార్ పార్కును అభివృద్ధి చేయనుంది. ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాల సాధన దిశగా ఈ సోలార్ పార్కు ఉపయోగపడనుంది. అలాగే పలువురికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. మరోవైపు యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ సంస్థ.. క్లీన్ మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలోని బీచిగానిపల్లి , ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఈ సోలార్ పార్క్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రచిస్తున్నారు.మరోవైపు ఏటా 445 మిలియన్ యూనిట్ల క్లీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ సోలార్ పార్కు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ ప్రాజెక్టు ద్వారా 690 మందికి ప్రత్యక్షంగా. మరికొందరికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని అధికారులు చెప్తున్నారు. 1200 ఎకరాల విస్తీర్ణంలో ఈ సోలార్ పార్కు ఏర్పాటుకానుంది."ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పునరుత్పాదక ఇంధన రంగంలో క్లీన్‌మాక్స్ సంస్థ పెట్టుబడిని స్వాగతిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024కి అనుగుణంగా, పెద్ద ఎత్తున గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా రాష్ట్రాన్ని బలోపేతం చేస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఓ ప్రకటన విడుదల అయ్యింది.మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరవు పరిస్థితులు ఎక్కువ. దీంతో ఈ ప్రాంతం నుంచి అటు కర్నాటక, ఇటు హైదరాబాద్ ప్రాంతాలకు జనం వలస పోతుంటారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో డ్రోన్లు, ఏరోస్పేస్, సోలార్ పార్కులు ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు అటు కర్ణాటక రాజధాని బెంగళూరు, ఇటు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు మధ్యలో ఉండటంతో ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ఆసక్తి చూపుతున్నారు. జాతీయ రహదారి సౌకర్యం, సమీపంలోనే విమానాశ్రయాలు ఉండటంతో ఆసక్తి చూపుతున్నారు.

## విజయవాడవాసులకు పండగే..

## కొత్తగా 100 ఎలక్ట్రికల్ బస్సులు, 11 రూట్‌లలో పరుగులు

విజయవాడ, ఫిబ్రవరి 25, ఏపీకి కేంద్రం పీఎం ఈ-బస్ సేవా పథకం కింద విద్యుత్ బస్సులు కేటయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ బస్సుల్లో విజయవాడకు ఏకంగా 100 బస్సుల్ని కేటాయించారు. అయితే ఈ బస్సులు మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బస్సులు మొత్తం 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పీఎం ఈ-బస్ సేవా పథకం ద్వారా రాష్ట్రానికి ఎలక్ట్రికల్ బస్సులు తీసుకొస్తోంది. ప్రధాన నగరాలకు ఈ బస్సుల్ని కేటాయించారు.. అయితే విజయవాడకు కూడా భారీగా బస్సుల్ని కేటాయించారు. విజయవాడకు మొత్తం 100 బస్సులు కేటాయించారు.. ఈ బస్సుల నిర్వహణ కోసం విద్యాధరపురం డిపోలో ఏర్పాట్లు చేయనున్నారు. ఈ బస్సులకు సంబంధించిన ఒప్పందం కూడా పూర్తి చేయగా.. మరో ఆరు నెలల్లో బస్సులు విజయవాడలో పరుగులు తీయనున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ భారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.విజయవాడ నగరంలో మొత్తం 400 బస్సు?లు ఉన్నాయి.. అయితే కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులు రానుండటంతో.. పాత బస్సుల్ని పక్కన పెడతారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులతో దాదాపుగా 7వేల లీటర్ల డీజిల్ వరకు ఆదా అవుతుంది.. కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. విద్యాధరపురం డిపోలో ఈ బస్సుల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకాదు విద్యాధరపురం డిపోను పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేటాయిస్తున్నారు.. అక్కడ ఉన్న బస్సుల్ని పొరుగున ఉన్న డిపోలకు తరలిస్తారు.. ఉద్యోగుల్ని కూడా అక్కడికి పంపిస్తారని చెబుతున్నారు.విద్యాధరపురం డిపోలో అవసరమైన పనులు చేపట్టేందుకు రూ.12.5 కోట్లు కేటాయించారు. ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం సబ్ స్టేషన్ (6,000 కేవీ), ఛార్జింగ్ స్టేషన్ నిర్మిస్తారు. మొత్తం 20 ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో పాయింట్‌లో ఐదు బస్సుల్ని ఛార్జ్ చేసుకోవచ్చు. అయితే నిధుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం సమకూరుస్తాయి. ఈ బస్సుల నిర్వహణ బాధ్యతను పినాకిల్ మొబిలిటీ సంస్థకు అప్పగించారు. ఈ బస్సుల్లో విధులు నిర్వహించేందుకు మొత్తం 250 మంది డ్రైవర్లను పినాకిల్ సంస్థ సమకూరుస్తుంది. ఈ బస్సులకు సబంధించి అవసరమైన 250 మంది కండక్టర్లను ఆర్టీసీ సర్దుబాటు చేయనుంది. ఒక్కో బస్సులో 40 సీట్లు ఉంటాయి.. అలాగే ఉచిత బస్సు పథకం స్త్రీశక్తి కూడా వర్తిస్తుంది. విజయవాడకు కేటాయించిన మొత్తం 100 బస్సులు 11 రూట్లలో అందుబాటులోకి రానున్నాయి.

# 74 లక్షల ఓట్లు తొలగింపు

చెన్నై, ఫిబ్రవరి 25, మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం తుది ఓటరు జాబితాను అధికారికంగా విడుదల చేసింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసిన ఈసీ.. తాజా లెక్కలను బట్టి రాష్ట్రంలో మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ప్రకటించింది. అయితే గత లెక్కలతో పోలిస్తే ఈసారి 74 లక్షల మంది ఓటర్లు తగ్గడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.గతేడాది అక్టోబరు నాటికి తమిళనాడులో సుమారు 6.41 కోట్ల మంది ఓటర్లు ఉండేవారు. కానీ బోగస్ ఓట్ల ఏరివేత, రెండు చోట్ల ఓటు ఉన్నవారిని గుర్తించడం, మరణించిన వారి పేర్లను తొలగించే క్రమంలో ఎన్నికల సంఘం భారీ ప్రక్షాళన చేపట్టింది. డిసెంబరు 19న విడుదల చేసిన ముసాయిదా జాబితాలో ఒకేసారి 97 లక్షల పేర్లను తొలగించి, ఓటర్ల సంఖ్యను 5.43 కోట్లుగా తేల్చింది. దీనిపై అభ్యంతరాల స్వీకరణకు గడువు ఇచ్చింది. దరఖాస్తుల పరిశీలన అనంతరం.. అర్హులైన 27.53 లక్షల మందిని కొత్తగా చేర్చింది. అదే సమయంలో మరో 4.23 లక్షల అనర్హుల పేర్లను జాబితా నుంచి పూర్తిగా తొలగించింది.తాజాగా వెలువడిన తుది జాబితా ప్రకారం రాష్ట్రంలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉండటం విశేషం. మొత్తం ఓటర్లు 5.67 కోట్లు ఉండగా.. వారిల మహిళా ఓటర్లు 2.89 కోట్లు ఉన్నారని ఈసీ తెలిపింది. ఇక పురుష ఓటర్లు 2.77 కోట్లు ఉన్నట్లు వెల్లడిచింది. నియోజకవర్గాల వారీగా చూసుకుంటే.. చెంగల్‌పట్టు జిల్లా పరిధిలోని శోలింగనల్లూర్ స్థానం 5.36 లక్షల ఓటర్లతో అత్యధిక ఓటర్లున్న నియోజకవర్గంగా నిలిచింది. చెన్నైలోని హార్బర్ నియోజకవర్గం కేవలం 1.16 లక్షల ఓటర్లతో అత్యల్ప ఓటర్లున్న స్థానంగా నమోదైంది.తమిళనాడు ( ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం ఈ ఏడాది మే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్‌లోనే సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన అధికారిక షెడ్యూల్ మార్చి రెండో వారంలో వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈసారి తమిళనాడు ఎన్నికల ముఖచిత్రం అత్యంత రసవత్తరంగా మారనుంది. అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అన్నాడీఎంకే ? బీజేపీ కూటమికి తోడుగా.. దళపతి విజయ్ స్థాపించిన కొత్త పార్టీ 'తమిళగ వెట్రి కళగం తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతుండటంతో ముక్కోణపు పోరు ఖాయంగా కనిపిస్తోంది. ఏకంగా 74 లక్షల ఓట్లు గల్లంతైన నేపథ్యంలో ఈ మార్పులు ఏ పార్టీకి లాభిస్తాయో, ఎవరికి నష్టం చేకూరుస్తాయో వేచి చూడాలి.

## వైరాలో భారీగా డ్రగ్స్ పట్టివేత..

ఖమ్మం జిల్లా వైరాలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా అవుతున్న 101.2 కిలోల ఎండు గంజాయితో పాటు 2.7 కిలోల హాషీష్ ఆయిల్‌ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అనుమాస్పదంగా ఉన్న హర్యానా నెంబర్ ప్లేట్ కలిగిన కారును ఆపి చెక్ చేసింది. తనిఖీల్లో గంజాయి, హ్యాషిష్ ఆయిల్ బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన మహమ్మద్ అస్లాంను పోలీసులు అరెస్ట్ చేశారు. కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వైరా ఎక్సైజ్ స్టేషన్‌కు నిందితుడిని అప్పగించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల విలువ సుమారు 67.20 లక్షల రూపాయలుగా తెలుస్తోంది.



# యుట్యూబర్ ఆత్మహత్య

హైదరాబాద్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో యుట్యూబర్ కోమలి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు మూడు సంవత్సరాలుగా మరో యుట్యూబర్ తో ప్రేమలో ఉన్నట్లు సమాచారం. మనస్థాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కోమలి మణికొండ చిత్రపురి కాలనీలో తన మామ ఇంట్లో ఉంటుంది. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ యూట్యూబర్ గా రాణిస్తున్న అఖిల్ రెడ్డితో కోమలికి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరు మధ్య ఏర్పడ్డ విభేదాల కారణంగా ఇద్దరు విడిపోయారు.

# క్లైమాక్స్ కు చేరిన ఎమ్మెల్సీల కథ

విజయవాడ, ఫిబ్రవరి 25, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీల వ్యవహారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం కనిపిస్తున్నట్లుంది. వైసీపీకి రాజీనామా చేసిన అయిదురుగు ఎమ్మెల్సీలకు శాసన మండలి ఛైర్మన్ మోషెన్ రాజు ఇటీవల నోటీసులు జారీ చేశారు. ఈ అయిదురుగు తమ సమక్షంలో జరిగే విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 25న విచారణకు హాజరు కావాలని జయ మంగళం వెంకటరమణకు నోటీసులు ఇస్తే 26న హాజరు కావాలని కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, మర్రి రాజశేఖర్ లకు నోటీసులు ఇచ్చారు.

దీంతో రేపటి నుంచి రాజీనామా చేసిన వైసీపీ ఎమ్మెల్సీలను మోషేన్ రాజు విచారించనున్నారు. తమ రాజీనామాలకు గల కారణాలను మండలి ఛైర్మన్ కు వివరించనున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అయిదుగురు ఎమ్మెల్సీలు 2024 లో వరుసగా రాజీనామాలు చేశారు. అంతే కాదు పార్టీకి సైతం గుడ్ బై కొట్టారు. వీరిలో కొందరు టీడీపీలో చేరగా, జయమంగళ వెంకటరమణ జనసేనలో చేరారు. మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ పసుపు కండువా కప్పుకున్నారు. పోతుల సునీత బీజేపీలో చేరారు. గత కొన్ని నెలల నుంచి వీరి రాజీనామాలు అన్నీ ఛైర్మన్ వద్ద పెండింగులో ఉన్నాయి. తమ రాజీనామాలు ఆమోదించాలని వీరంతా కోరుతూ వచ్చారు.

తమ రాజీనామాలను ఆమోదించాలని వారు మండలిలోనూ ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. జయ మంగళం వెంకట రమణ అయితే హైకోర్టుకు వెళ్లి తన రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని ఛైర్మన్ ఆదేశించాలని కోరారు. దీనికి ర్టు కూడా వీరి విషయం చూడాలని తెలిపిందిఅయితే వీరిని విచారించేందుకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. మరి వీరు విచారణలో ఏమి చెబుతారో చూడాల్సి ఉంది.

వీరు తాము మనస్ఫూర్తిగా రాజీనామాలు చేశామని ఎన్నో సార్లు మీడియా ముందు చెప్పారు. అయితే ఇటీవల జయమంగళం వెంకట రమణ అయితే జగన్ తనకు దేవుడు అన్నట్లుగా మాట్లాడారు. దాంతో అది సంచలనంగామారింది. జయమంగళ వెంకట రమణ తన మనసు మార్చుకున్నారా లేదా అన్నది ఈ విచారణ సందర్భంగా తేలనుంది. అలాగే మరి కొందరి విషయమో కూటమిలో సరైన ఆదరణ లేదని అంటున్నారు. దాంతో వారు ఏమైనా ఆలోచిస్తున్నారా అన్నది కూడా చర్చకు వస్తోంది. వీరు ఛైర్మన్ ఎదుట తమ అభిప్రాయాన్ని ఎలా చెబుతారన్నది కూటమి నేతలకు కూడా కొంత టెన్షన్ గా ఉంది.మండలి ఛైర్మన్ ఎమ్మెల్సీలను విచారించి వారి రాజీనామాల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా? అన్న దానిపై స్పష్టత రానుంది. అదే జరిగితే ఈ అయిదు సీట్లు ఖాళీ అవుతాయి. అపుడు వాటిలో ఎన్నికలు పెడితే తిరిగి కూటమికే ఆ సీట్లు వెళ్తాయి. ఈ విషయంలో ఇంత కాలం ఆగిన తరువాత ఇపుడు విచారణ అంటున్నారు అంటే వీరి విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని చూస్తున్నారా లేక విచారణ పేరిట సాగదీస్తారా? అన్న అనుమానాన్ని కూడా కూటమి నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

శాసనమండలిలో కూటమి కంటే వైసీపీ బలం ఎక్కువగా ఉంది. దీంతో రాజీనామాలు త్వరగా ఆమోదిస్తే మండలిలోనూ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వీలు లేకుండా చేసుకోవచ్చన్నది కూటమి నేతల అభిప్రాయంగా ఉంది.

మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# మలుపులు తిరుగుతున్న కస్టోడియల్ టార్చర్

గుంటూరు, ఫిబ్రవరి 25, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఏ6గా అలిగేషన్స్ ఫేస్ చేస్తున్న బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను ఏపీ పోలీసులు పట్నాకు వెళ్లి అరెస్ట్ చేశారు. అయితే ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై ఏపీకి తీసుకురావడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. బిహార్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అరెస్టు వారెంట్, కేసు వివరాలు చెప్పకుండా సునీల్ నాయక్‌ను ఎలా అరెస్టు చేస్తారని బిహార్ హైకోర్టు ప్రశ్నించి..టాన్సిట్ వారెంట్ జారీకి నిరాకరించినట్లు చెబుతున్నారు.ఇక నిందితుడు సునీల్ నాయక్ అరెస్టు సమయంలో పట్నాలో హైడ్రామా చోటుచేసుకుందని కూడా తెలుస్తోంది. బిహార్‌లో ఐజీగా పనిచేస్తున్న సునీల్ నాయక్ గత ప్రభుత్వంలో డిప్యుటేషన్‌పై ఏపీలో పనిచేశారు. ఏపీ సీఐడీ డీఐజీగా ఆయన పనిచేసిన సమయంలో నాటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అరెస్టు జరిగింది. అప్పుడు రఘురామపై కస్టోడియల్ టార్చర్ జరిగినట్లు 2024లో కేసు నమోదైంది. ఆ కేసు బేస్‌గా అధికారులపై చర్యలు తీసుకుంటూ ముందుకెళు_న్నారు పోలీస్ అధికారులు.సీఐడీ మాజీ చీఫ్, ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌పై ఇప్పటికే సస్పెన్షన్ వేటు పడింది. ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడంతో పాటు మాజీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును వేధించిన కేసులో ఆయనపై అభియోగాలు ఉన్నాయి. 2020 నుంచి 2024 మధ్య పీవీ సునీల్ కుమార్ ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారనే ఆరోపణలు ఉన్నాయి. సీఐడీ చీఫ్‌గా ఉన్నప్పుడు సునీల్‌కుమార్ సామాన్య ప్రజల్ని తప్పుడు కేసుల్లో ఇరికించి, కస్టడీలో చిత్రహింసలకు పెట్టారని..పలువురు బాధితుల ఫిర్యాదుల ఆధారంగా..ఓ హైకోర్టు న్యాయవాది కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలోనే సునీల్‌ను సస్పెండ్ చేసిన ఏపీ సర్కార్..రఘురామతో పాటు పలువురిని కస్టోడియల్ టార్చర్ పెట్టారన్న అలిగేషన్స్‌పై విచారణకు చేయిస్తుంది. సేమ్‌టైమ్ సునీల్ కుమార్‌పై అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. రఘురామకృష్ణరాజును వేధించిన కేసు, అగ్రిగోల్డ్ కేసు ఫేస్ చేస్తుండటంతో ఆయన సస్పెన్షన్‌ను కంటిన్యూ కొనసాగిస్తూ వస్తోంది ప్రభుత్వం.

విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్

రఘురామ కృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో..ఆయనను విచారించినప్పుడు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉన్న విజయ్‌పాల్ ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. పలుసార్లు విచారణకు హాజరైన విజయ్‌పాల్..విచారణకు ఏ మాత్రం సహకరించకపోవడంతో అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు చెప్పారు పోలీస్ అధికారులు. అప్పటి ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో సునీల్ కుమార్, సునీల్ నాయక్, విజయ్‌పాల్ రెచ్చిపోయారని..రఘురామకృష్ణరాజును చిత్రహింసలు పెడుతూ లైవ్ వీడియో చూయించారన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో లేటెస్ట్‌గా సునీల్ నాయక్ అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. కోర్టు టాన్సిట్ వారెంట్ ఇస్తే కస్టడీలో సునీల్ నాయక్ చెప్పే వివరాల ఆధారంగా..సస్పెన్షన్‌లో ఉన్న మాజీ సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌ను కూడా అరెస్ట్ చేయడం ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. తర్వాత విజయ్‌పాల్, సునీల్‌ను విచారించి ..రఘురామ కృష్ణరాజును టార్చర్ చేయాలని చెప్పిందెవరు.? ఎవరి ఆదేశాలతో ఆయనను చిత్రహింసలు పెట్టారనే దానిపై వివరాలు సేకరించే అవకాశం ఉందంటున్నారు.అంతేకాదు టార్చర్ పెడుతున్నట్లు లైవ్ వీడియో ఎవరికి చూయించారనే దానిపై కూడా ఆరా తీసే చాన్స్ ఉందని చెబుతున్నారు. ఒకవేళ సునీల్ అరెస్ట్ అయితే మాత్రం ఈ వ్యవహారం అప్పటి ప్రభుత్వ పెద్దల వరకు వెళు_ందన్న ప్రచారం జరుగుతోంది. ఇలా అప్పుడు విజయ్‌పాల్..ఇప్పుడు సునీల్ నాయక్..నెక్ట్ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ ఆ తర్వాత ఎవరు తమ వంతు వస్తుందోనన్న టెన్షన్ కొనసాగుతోంది. అప్పుడు కీలకంగా పనిచేసిన అధికారులు కూడా ఎప్పుడు తమ మెడకు ఉచ్చు బిగుసుకోబోతోందోనని టెన్షన్ పడుతున్నారట. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు ఇంకెన్ని మలుపులు తీసుకుంటుందో చూడాలి మరి.

# హిమంత దూకుడు...

గౌహతి , ఫిబ్రవరి 25, (న్యూస్ పల్స్) అస్సాం అసెంబ్లీ ఎన్నికలు 2026 సమీపిస్తున్న వేళ, ఈ ఈశాన్య రాష్ట్రంలో రాజకీయ వాతావరణం సెగలు పుట్టిస్తోంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని బీజేపీ హ్యాట్రిక్ విజయంపై కన్నేయగా, అస్సాం గణ పరిషత్ వంటి మిత్రపక్షాల సహకారంతో బలమైన వ్యూహాలను సిద్ధం చేస్తోంది. మరోవైపు, ఉనికి చాటుకోవాలని చూస్తున్న కాంగ్రెస్, ప్రాంతీయ శక్తులతో జతకట్టి బీజేపీ కోటను బద్దలు కొట్టాలని భావిస్తోంది.ప్రస్తుత అస్సాం రాజకీయం పూర్తిగా హిమంత బిశ్వ శర్మ చుట్టూనే తిరుగుతోంది. ముస్లిం జనాభా పెరుగుదల, బెంగాలీ ముస్లింల ప్రభావంపై ఆయన చేస్తున్న ఘాటు వ్యాఖ్యలు హిందూ ఓటు బ్యాంకును ఏకీకృతం చేస్తున్నాయి. అస్సామీ అస్తిత్వం, హిందూత్వ ను మేళవించి ఆయన వేస్తున్న అడుగులు బీజేపీకి సానుకూల పవనాలను సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి కల్పన, రోడ్ల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల పనులు మూడో విజయంపై ఆ పార్టీకి ధీమాను పెంచుతున్నాయి.ఇటీవల జరిగిన నియోజకవర్గాల పునర్విభజన అస్సాం రాజకీయాల్లో గేమ్ ఛేంజర్‌గా మారింది. స్థానిక అస్సామీల ప్రాబల్యం పెరిగేలా ఈ విభజన జరిగిందనే వాదన ఉంది. దీనివల్ల దాదాపు 90-100 స్థానాల్లో స్వదేశీ ప్రజల ప్రాధాన్యత పెరిగింది. ఇది బీజేపీకి , మిత్రపక్షాలకు ఎన్నికల్లో భారీ అడ్వాంటేజ్‌గా మారే అవకాశం ఉంది, ఎందుకంటే వారు భూమి పుత్రుల రక్షణనే ప్రధాన ఎజెండాగా మార్చుకున్నారు.వరుస ఓటములతో కుదేలైన కాంగ్రెస్ పార్టీ ఈసారి యునైటెడ్ అపోజిషన్ ఫోరం ద్వారా గట్టి పోటీ ఇవ్వాలని చూస్తోంది. గతంలో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలి బీజేపీకి లాభం జరిగిందని గుర్తించిన కాంగ్రెస్, ఈసారి ప్రాంతీయ పార్టీలను కలుపుకుని వెళ్లాలని యోచిస్తోంది.

అయితే, ముఖ్యమంత్రి హిమంత దూకుడును అడ్డుకోగల బలమైన రాష్ట్రస్థాయి నాయకత్వం కాంగ్రెస్‌లో లేకపోవడం ఆ పార్టీకి ప్రధాన బలహీనతగా మారింది. అస్సాంలో ముస్లిం జనాభా గణనీయంగా ఉండటం వల్ల, ఏఐయూడీఎఫ్ అధినేత బద్రుద్దీన్ అజ్మల్ పాత్ర కీలకమైంది. అయితే, కాంగ్రెస్ ఈసారి అజ్మల్‌తో దూరం పాటిస్తోంది. ముస్లిం ఓట్లు కాంగ్రెస్ , ఏఐయూడీఎఫ్ మధ్య చీలితే, అది నేరుగా బీజేపీకే లాభం చేకూరుస్తుంది. ఈ త్రిముఖ పోటీలో మైనారిటీ ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనేది ఎన్నికల ఫలితాలను శాసించనుంది.అస్సాంలో ఎప్పుడూ ప్రాంతీయ అస్తిత్వం ప్రధాన పాత్ర పోషిస్తుంది.

అస్సాం గణ పరిషత్ వంటి పార్టీలు బీజేపీతో ఉన్నప్పటికీ, అస్సాం ఒప్పందం , పౌరసత్వ సవరణ చట్టం వంటి అంశాలు ఇప్పటికీ నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. వీటిని కాంగ్రెస్ అనుకూలంగా మార్చుకోవాలని చూస్తుండగా, బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ఆ ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, క్షేత్రస్థాయిలో బీజేపీ వ్యవస్థాగతంగా చాలా బలంగా ఉంది. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేకపోవడం, హిమంత బిశ్వ శర్మకు ఉన్న ప్రజాదరణ బీజేపీకి హ్యాట్రిక్ విజయాన్ని అందించే అవకాశాలను మెరుగుపరుస్తున్నాయి. కాంగ్రెస్ కోలుకోవాలంటే కేవలం బీజేపీ వ్యతిరేకతే సరిపోదని, పటిష్టమైన ప్రత్యామ్నాయ ఎజెండాతో ప్రజల్లోకి వెళ్లాల్సి ఉంటుంది. మొత్తానికి 2026 అస్సాం పోరు భారత రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన సమరంగా మారబోతోంది.

# ఇదెక్కడి న్యాయం...

హైదరాబాద్, ఫిబ్రవరి 25, కులం ఎప్పుడూ కూడు పెట్టదు. మతం ఎప్పుడూ మనుగడు ఇవ్వదు. ఈ మాటలు పుస్తకాలలో చాలా గొప్పగా ఉంటాయి. వాస్తవంలో మాత్రం అలా ఉండదు. ఎందుకంటే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ జమానాలో ఉన్న మనం ఇప్పటికీ కులాన్ని పట్టుకొని తిరుగుతుంటాం. మతాన్ని ప్రతి విషయంలోనూ అదిమి పట్టుకుంటాం. దేశం విషయంలో ఏదైనా జరిగితే పట్టించుకోము గాని.. కులంలో.. మతంలో ఏదైనా తేడా జరిగితే మాత్రం రోడ్లమీదకి వస్తాం.గతంలో కులానికి సంబంధించి.. మతానికి సంబంధించి ఏవైనా ఘటనలు జరిగినప్పుడు అంతగా వెలుగులోకి వచ్చేవి కాదు. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ తరహా సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కులం పేరుతో.. మతం పేరుతో దారుణాలు.. ఘోరాలు జరిగిన ఘటనలు అనేకం ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మాత్రము ఒక భిన్నమైన సంఘటన చోటు చేసుకుంది. కేవలం ఒక టికెట్ కోసం గొడవ జరిగింది.. అది కూడా ఒక జాతర సమయంలో టికెట్ కొనుగోలు చేయలేదని.. అగ్రకులాల వ్యక్తులు ఇష్టానుసారంగా ప్రవర్తించారు. టికెట్ కొనుగోలు చేయని కుటుంబం పై దాడి చేశారు. రెండు నెలల చిన్నారిని కాలుతో తన్నారు. దీంతో ఆ చిన్నారి కన్ను మూసింది. ఈ జాతర నిర్వహణను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు పర్యవేక్షిస్తున్నట్టు తెలుస్తోంది.నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో ఈ గొడవ జరిగింది. ఈ గొడవలో రెండు నెలల చిన్నారి చనిపోయింది. జాతరకు వెళ్లిన భక్తుల పట్ల నిర్వాహకులు అమర్యాదగా ప్రవర్తించారు. ఇదే సమయంలో దాడి కూడా చేశారు. దాడి జరుగుతున్న సమయంలో రెండు నెలల పసికందు పురాణాలు కోల్పోయింది. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చివరికి బీసీ కమిషన్ స్పందించి.. నోటీస్ కూడా జారీ చేసింది.కుమ్మెర గ్రామానికి చెందిన గణేష్, తన భార్య మౌనికతో కలిసి ఈ నెల 18న మల్లన్న జాతరకు వెళ్ళాడు. గణేష్ జాతరకు వెళ్తున్న సమయంలో వారి వెంట బంధువు చంద్రకళ.. రెండు నెలల చిన్నారి కూడా ఉంది. దేవదర్శనానికి గణేష్ కుటుంబం వెళ్తుండగా.. టికెట్ ధర విషయంలో గొడవ జరిగింది. ఆలయ నిర్వహకుడు శ్రీనివాసరెడ్డి.. చంద్రకళ తీవ్రంగా గొడవపడ్డారు. వంద రూపాయలు చెల్లించాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేయడంతో.. చంద్రకళ ఇవ్వడానికి ఒప్పుకోలేదు. దీంతో గణేష్, ఆలయ నిర్వాహకులకు గొడవ జరిగింది. చివరికి తోపులాట జరిగింది. ఈ ఘటనలో మౌనిక.. తన చిన్నారితో సహా కింద పడిపోయింది. ఆ సమయంలో ఊపిరి ఆడక చిన్నారి అస్వస్థతకు గురైంది. ఆ చిన్నారిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అయితే శనివారం రాత్రి చిన్నారి చనిపోయింది.ఆధిపత్య కులాలు ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్లే ఈ దారుణం జరిగిందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ ఘటనను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో బీసీ కమిషన్ నోటీసులు కూడా ఇచ్చింది. వంద రూపాయలు టికెట్ విషయంలో జరిగిన గొడవ.. రెండు నెలల చిన్నారి ప్రాణం తీసింది. ఇప్పటికి మనం గొప్పగా ఉన్నామని.. అత్యంత ఆధునికమైన జీవితాన్ని గడుపుతున్నామని చెప్పుకుంటాం. కానీ కులం కుంపట్లు.. మతం మంటల్లో నిత్యం కాలిపోతూనే ఉంటాం. నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ సంఘటనే ఒక బలమైన నిదర్శనం.

# ఆ ఇద్దరికి ఇన్విటేషన్ మిస్

హైదరాబాద్, ఫిబ్రవరి 25, ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కానీ రీతిలో గొప్ప సినిమాలను తీయగలిగే కెపాసిటి ఉన్న దర్శకులు చాలామంది ఉన్నారు. అయినప్పటికి కొంతమందికి మాత్రమే ఇండస్ట్రీలో చాలా మంచి గుర్తింపైతే వచ్చింది?ఇక స్టార్ హీరోలుగా వెలుగొందుతున్న వాళ్లు సైతం ఆయా దర్శకుల డైరెక్షన్లో నటించి భారీ విజయాలను సాధించారు. ముఖ్యంగా సందీప్ రెడ్డివంగ ? విజయ్ దేవరకొండ కాంబినేషన్లో వచ్చిన 'అర్జున్ రెడ్డి' సినిమాకి భారీ రెస్పాన్స్ వచ్చింది. ఈ ఒక్క సినిమాతోనే విజయ్ స్టార్ హీరోగా మారిపోయాడు? ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ రష్మిక మందాన పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలిసిందే. ఫిబ్రవరి 26వ తేదీన వీళ్ళ పెళ్లి రాజస్థాన్ లోని ఉదయపూర్ లో జరుగుతుంది. అయితే వీళ్ళ పెళ్లికి పెద్దగా అతిథులు ఎవరు హాజరవ్వకపోతుండడం విశేషం? ఇక ఇండస్ట్రీలో ఉన్న సెలెబ్రెటీలు, సినిమా హీరోలు రాజకీయ నాయకులను హైదరాబాద్లో ఎరుపు చేసిన రిసెప్షన్ ని పిలిచినట్టుగా తెలుస్తుంది. ఇక మార్చి 4వ తేదీ ఈ రిసెప్షన్ ఉండబోతుందట. ఈ ఫంక్షన్ కి ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలందరు రావాలని వాళ్లందరికీ ఇన్విటేషన్ అందినప్పటికి నానికి అలాగే నిఖిల్ కి మాత్రం ఇన్విటేషన్ అయితే ఇవ్వలేదట.కారణం ఏంటి అంటే నాని విజయ్ దేవరకొండకు మధ్య కొన్ని విభేదాలు ఉన్నాయని అందువల్ల వాళ్ళిద్దరూ ప్రస్తుతం మాట్లాడుకోవడం లేదని వార్తలైతే వస్తున్నాయి. ఇక నిఖిల్ సైతం అర్జున్ రెడ్డి సినిమా వచ్చినప్పుడు విజయ్ దేవరకొండ మీద కొన్ని కామెంట్లయితే చేశాడు.దాంతో అతనిని కూడా తను పక్కన పెట్టినట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం వీళ్లిద్దరి మధ్య కూడా మాటలైతే లేవట. ఇక వీళ్ళిద్దరితో పాటుగా విజయ్ ఇంకెవరికి ఇన్విటేషన్ ఇవ్వలేదనే విషయం మీద క్లారిటీ రావాల్సిన అవసరమైతే ఉంది. మొత్తానికైతే వీళ్ళిద్దరికీ ఇన్విటేషన్ రాలేదన్న న్యూస్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తున్నారు.ఇక ఏది ఏమైనా కూడా విజయ్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే స్టార్ హీరోగా ఎదుగుతున్నాడు. కాబట్టి తను ఎలాంటి బేషజాలు లేకుండా తన తోటి హీరోలందరితో బాగుంటూనే అతని సినిమా కెరియర్ బాగుంటుందని మరి కొంతమంది సినిమా మేధావులు చెబుతున్నారు?

# కవిత పార్టీ

## ఎవరికి ప్లస్.. ఎవరికి మైనస్



హైదరాబాద్, ఫిబ్రవరి25, తెలంగాణలో కవిత తన సొంత పార్టీని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ పేరు కూడా ఖరారయినట్లు తెలిసింది. తెలంగాణ ప్రజా జాగృతి అనే పేరుతో పార్టీని ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిసింది. తాను తొలి నుంచి తెలంగాణ జాగృతి సంస్థ పేరిట ప్రజల్లోకి వెళ్లడంతో అదే పేరును కలిసి వచ్చేలా ఈ పేరును ఖరారు చేసినట్లు చెబుతున్నారు. తెలంగాణ జాగృతి పేరు ఇప్పటికే ప్రజల్లో బాగా నాని ఉండటంతో ఆ పేరు కలసి వచ్చేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలిసింది. వచ్చే నెలలో పార్టీ ప్రకటన ఉంటుందని తెలంగాణ జాగృతి సంస్థ ప్రతినిధులు కొందరు తెలిపారు. మార్చి నెలలోనే పార్టీ పేరు, జెండాను కవిత ప్రజల ముందు ఆవిష్కరిస్తారని తెలిపారుజూన్ నెలలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ తర్వాత జనంలోకి వెళ్లాలన్నది కవిత నిర్ణయంగా తెలుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరును ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని, రెండు ప్రభుత్వాల్లో జరిగిన, జరుగుతున్న అవినీతి అక్రమాలను కూడా కవిత బయటపెడతారని అంటున్నారు. ఇప్పటికే కవిత వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసే స్థానాలను కూడా ప్రకటించారు. సిద్ధిపేట, బోధన్ ల నుంచి పోటీ చేస్తానని కవిత చెప్పడంతో ఆమె లక్ష్యం హరీశ్ రావు అన్నది స్పష్టంగా తెలుస్తోంది. కవిత తొలి నుంచి హరీశ్ రావు, సంతోష్ రావులపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు సిద్ధిపేటలో పోటీ చేసి హరీశ్ రావును దెబ్బకొట్టాలన్న ఆలోచనతో ఉన్నారు.బోధన్ తన అత్తగారి జిల్లాకు చెందిన ప్రాంతం కావడంతో అక్కడ తనకు పట్టు ఉంటుందని భావించి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే కవిత కారణంగా ఏ పార్టీకి నష్టం జరుగుతుందన్న దానిపై ఇప్పటికే రాజకీయ పార్టీలు ఒక అంచనాకు వచ్చాయి. కవిత ఆరోపణలు కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై చేసినా ఆ ప్రభావం కారు పార్టీపైనే ఎక్కువగా పడే అవకాశముందని అంటున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పెద్దగా కవిత వల్ల డ్యామేజీ అయితే జరగలేదని పైకి కొంత బింకంగా కనిపిస్తున్నా ఎంతో కొంత నష్టం తమకే జరుగుతుందని బీఆర్ఎస్ నేతలు లోలోపల భయపడుతున్నారు. కవిత నుంచి ఎదురయ్యే నష్టాన్ని కంట్రోల్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి బీఆర్ఎస్ నాయకత్వం కూడా ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నట్లు సమాచారం. మొత్తం మీద కవిత ఎఫెక్ట్ ఏ మేరకు ఎంత పడుతుందన్నది తెలియక గులాబీ పార్టీ నేతల్లో గుబులు మాత్రం స్పష్టంగా కనిపిస్తుంది.

# ప్రభుత్వ స్థలం ఆక్రమణ

## బద్వేలు ఆర్డీవోకు ఫిర్యాదు

బద్వేల్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న గోపవరం మండలం సంఘ సముద్రం గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి కేటాయించిన ప్రభుత్వం సర్వేనెంబర్ 1122-2లో సుమారు 05 సెంట్లు స్థలానికి కేటాయించిన నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దర్గాగా ఫౌండేషన్ వేస్తున్న వైనం.రెవెన్యూ అధికారులు స్పందించి చూచిక బోర్డు ఏర్పాటుచేసిన అయితే నాకేంటి బోర్డును సైతం తొలగించి అక్రమ నిర్మాణం ఏర్పాటు చేస్తున్న వైనం.ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకోవడం కొత్త కాదు..ఇటువంటి చట్టాలు చాలా చూశాం అనుకున్నాడేమో ఆక్రమదారుడు. ఈ విషయంపై కొందరు వ్యక్తులు బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్ కు బుధవారం ఫిర్యాదు చేశారు

### జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

నెల్లూరు మనుబోలు మండలం కొండూరు సత్రం నుండి కొమ్మలపూడి రోడ్డు వరకు వాహనాలు నత్తనడక న సాగాయి. నిదానంగా ట్రాఫిక్ కదలుతున్నాయి. కిలోమీటర్లు మేర ట్రాఫిక్ తో జాతీయ రహదారిపై వాహన దారులు అవస్థలు పడ్డారు. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నా చేసారు. విండ్ మిల్ ఫ్యాన్ రోడ్డు ప్రమాదానికి గురైనట్లు సమాచారం .

# సత్తా చాటని మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్, ఫిబ్రవరి25, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ చెప్పుకోదగ్గ ఫలితాలనే సాధించింది. కొన్ని చోట్ల జరిగిన పరిణమాలు మాత్రం హస్తం పార్టీ నాయకత్వాన్ని అసంతృప్తికి గురి చేశాయట. ఓవరాల్‌గా పురపోరులో ఏం జరిగిందనే దానిపై ఇంటర్నల్ రిపోర్ట్ తెప్పించుకున్నారట పార్టీ పెద్దలు. కొందరు ఎమ్మెల్యేలు అధికారంలో ఉండి కూడా నియోజకవర్గంపై పట్టు సాధించలేకపోతున్నట్లు స్పష్టమైందట.ఇలా పట్టు సాధించలేకపోయిన వారిలో మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఉన్నట్లు క్లారిటీ వచ్చిందంటున్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తన నియోజకవర్గం పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో మెజారిటీ సాధించలేకపోయారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ కేవలం 7 స్థానాలను మాత్రమే గెలవగలిగింది.మరో మంత్రి వాకిటి శ్రీహరి..సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఉన్న ఆయన నియోజకవర్గంలోని అమరచింత మున్సిపాలిటీలో మెజారిటీ సాధించలేకపోయారు. 10 వార్డులకు అధికార కాంగ్రెస్ కేవలం 3 స్థానాలకే పరిమితమైంది. అలాగే సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న చోట్ల కూడా ప్రతికూల ఫలితాలే వచ్చాయి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న వేములవాడలో కూడా మెజారిటీ సీట్లు దక్కించుకోలేకపోయింది కాంగ్రెస్ పార్టీ.నారాయణపేట్‌లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఉన్నా..మున్సిపాలిటీని బీజేపీ కైవసం చేసుకుంది. నారాయణపేట్ సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌కు ఆనుకొని ఉంటుంది. ఇక కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కూడా మున్సిపోల్స్‌లో సత్తా చాటలేకపోయారన్న చర్చ ఉంది.కల్వకుర్తిలోని ఆమన్‌గల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పూర్ ఫర్ఫామెన్స్‌ను కనబరిచింది. ఇక్కడ కాంగ్రెస్ ఒకే ఒక్క స్థానానికి పరిమితమైంది. దేవరకద్ర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.మధుసూదన్‌రెడ్డి..మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సాధించలేకపోయారు.

పార్టీ ఫిరాయించి..కాంగ్రెస్‌లోకి వచ్చిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిస్థితి కూడా ఇంచుమించు ఇదే అంటున్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సీట్లు సాధించలేదు. ఒక్క పాలమూరు జిల్లాలోనే మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు పర్ణికా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పురపోరులో వెనకబడిపోయినట్లు రిపోర్టు స్పష్టం చేసిందట.ఖానాపూర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఉన్నా..అక్కడ బీఆర్ఎస్, బీజేపీల కంటే కాంగ్రెస్‌కు తక్కువ సీట్లు వచ్చాయి. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మురళీ నాయక్ ఉన్నా..నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలలో స్పష్టమైన మెజారిటీ దక్కించుకోలేకపోయారు. పాలకుర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా.. తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ స్థానాలు దక్కాయి.ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫిషియోగా ఓటు వేసి..లాటరీ ద్వారా మున్సిపాలిటీని కైవసం చేసుకోవాల్సి వచ్చింది. వర్ధన్నపేట్‌లో కూడా కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నా..మెజారిటీ సీట్లు దక్కలేదు. సీనియర్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కూడా 24 వార్డులకు అధికార కాంగ్రెస్ 8 స్థానాలకు మాత్రమే పరిమితమైంది.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న చోటే ఫలితాలు ఆశించిన ఫలితాలు రాలేదని కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తిగా ఉందట. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా..ఇంకా నియోజకవర్గంపై పట్టు సాధించలేదా అంటూ సదరు నేతల తీరుపై కాస్త అసహనం వ్యక్తం చేస్తున్నారు హస్తం పార్టీ పెద్దలు. ఇకనైనా నియోజకవర్గంపై ఫోకస్ పెట్టి పనిచేసి గ్రిప్ సాధించాలని తలంటినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది.

# మల్లారెడ్డికి షాక్...



హైదరాబాద్, ఫిబ్రవరి25, బీఆర్ఎస్ నేతలు.. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిలకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్లలో ఉన్న వివాదాస్పద భూమికి సంబంధించిన సర్వే వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు అంగీకరించలేదు. ఈ వ్యవహారంలో ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. సవాల్ చేస్తూ మాజీ మంత్రి మల్లారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజరియాలతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టి.. తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది.ఇక ఆ వివాదంలో ఉన్న భూమి వ్యవహారంలో సర్వే ఇప్పటికే పూర్తి అయిన నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చి చెప్పింది. జీడిమెట్లలోని సర్వే నెంబర్ 82లో ఉన్న 2.22 ఎకరాల భూమికి సంబంధించి.. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను తాజా విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సమర్థించింది.ఆ వివాదంలో ఉన్న భూమికి సంబంధించి.. కుత్బుల్లాపూర్ తహసీల్దార్ నోటీసులు ఇవ్వకుండానే సర్వే నిర్వహించారని ఎమ్మెల్యే మల్లారెడ్డి గతంలోనే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆ సర్వేపై స్టే ఇవ్వాలని హైకోర్టును ఆయన కోరగా.. కోర్టు మాత్రం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా హైకోర్టు తీర్పునే సమర్థించడంతో మళ్లీ ఎదురుదెబ్బ తప్పలేదు.అయితే శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి.. తన భూమిని మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిలు కబ్జా చేశారంటూ ఆరోపించగా.. రెవెన్యూ అధికారులు గతేడాది డిసెంబర్ 9వ తేదీన అధికారికంగా భూ సర్వే చేపట్టారు. మేడ్చల్ జిల్లా సుచిత్ర సెంటర్‌లోని సర్వే నంబర్ 82, 83లో ఉన్న 1.29 ఎకరాల్లో.. 33 గుంటల భూమిని మల్లారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో కబ్జా చేశారని.. తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. దీంతో పటిష్ఠ పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు అధికారిక భూ సర్వే నిర్వహించారు. కానీ కోర్టులో తమకు అనుకూల తీర్పు వచ్చినా.. తమ భూమిని కాజేసే కుట్ర చేస్తున్నారని మల్లారెడ్డి అప్పుడు ఆరోపించారు. సర్వే సమయంలో అక్కడికి మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి అనుచరులు భారీగా చేరుకోవడంతో.. పోలీసులు వారిని అడ్డుకున్నారు.

# గ్రేటర్ పై గులాబీ గురి

హైదరాబాద్, ఫిబ్రవరి25, పల్లె పోరులో అంతో ఇంతో సత్తా చాటాం. పురపోరులోనూ పరువు కాపాడుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన గ్రేటర్ పరిధిలో మాత్రం రెండు సిట్టింగ్ సీట్లను ఉపఎన్నికల్లో నిలబెట్టుకోలేకపోయాము. ఈసారి ఇక రూట్ మార్చాల్సిందే. గ్రేటర్ మీద పట్టు సాధించాల్సిందే.

ఇందుకోసం పూర్తిగా ఎన్నికలపైనే ఫోకస్ పెట్టాలని డిసైడ్ అయింది ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ. గ్రేటర్ పరిధిలో కొత్తగా ఏర్పాటైన మూడు కార్పొరేషన్లకు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తిరిగి జెండా పాతాల్సిందేనని ఇప్పటినుంచే గ్రౌండ్ వర్క్ చేస్తోందట కారు పార్టీ. బీఆర్ఎస్ అప్పుడే గ్రేటర్ ఎన్నికలపై ఫోకస్ చేయడానికి రీజనేంటి? ఈ ఎన్నికల్లో గెలుపోటములు బీఆర్ఎస్‌పై ఎలాంటి ప్రభావం చూపబోతున్నాయి?త్వరలోనే జరిగే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలపై అప్పుడే స్పెషల్ ఫోకస్ పెట్టింది ప్రతిపక్ష బీఆర్ఎస్. బల్దియా ఎన్నికల్లో కచ్చితంగా తమదే పైచేయి కావాలని కసి మీదుంది. తెలంగాణకు గుండె లాంటి గ్రేటర్ హైదరాబాద్ లో వన్ థర్డ్ అసెంబ్లీ సీట్లు ఉంటాయి. పైగా డీలిమిటేషన్ జరిగి సీట్ల సంఖ్య పెరిగితే కూడా గ్రేటర్ పరిధిలో కొత్త నియోజకవర్గాలు సంఖ్య మరింత పెరుగనుంది. దీంతో గ్రేటర్ తో పాటు కొత్తగా ఏర్పడిన సైబరాబాద్, మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోందట గులాబీదళం.గ్రేటర్‌పై పట్టు కోల్పోతే మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని భావిస్తున్నారట గులాబీబాస్ కేసీఆర్. అందుకే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా సరే పూర్తి ప్రిపరేషన్‌లో పడిపోయిందట కారు పార్టీ. ఎక్కడిక్కడ లీడర్లను అలర్ట్ చేసి..ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇంచార్జ్‌లను అప్రమత్తం చేసి రెగ్యులర్‌గా ఫీల్డ్‌లోనే ఉండాలని సూచించారట పార్టీ పెద్దలు. మరో వారం, పది రోజుల్లో ఇంచార్జ్‌లను కూడా ప్రకటించి ఇప్పటినుంచే క్షేత్రస్థాయిలో పనిచేసేలా వ్యూహరచన కూడా రెడీ చేస్తున్నారట. గ్రేటర్ ప్రజల్లో ప్రభుత్వం మీదున్న వ్యతిరేకత, గతంలో తమ సర్కార్ హయాంలో చేసిన అభివృద్ధి, మళ్లీ అధికారంలోకి వస్తే చేసే పనులను ప్రజలకు వివరించి..

తిరిగి పాగా వేయాలని భావిస్తున్నారట గులాబీ లీడర్లు.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ విజయం సాధించినప్పటికీ, హైదరాబాద్ నగర పరిధిలో మాత్రం బీఆర్ఎస్ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. జీహెచ్ఎంసీ పరిధిలోని మొత్తం 24 అసెంబ్లీ స్థానాలకు గాను బీఆర్ఎస్ అత్యధికంగా 15 ఎమ్మెల్యేలను గెలుచుకుంది. ఆ తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ గెలుపొందింది. అంతే కాకుండా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయినప్పటికీ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇప్పటికీ బీఆర్ఎస్ కు 12 మంది ఎమ్మెల్యేలు ఉండటంతో వారిదే పైచేయిగా ఉంది.

ఇక 2016లో జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 150 డివిజన్లకుగాను 99 డివిజన్లలో గెలుపొంది రికార్డు నెలకొల్పింది. 2020 వచ్చేసరికి 56 కార్పొరేట్ సీట్లను సొంతం చేసుకుని ఎంఐఎంతో కలిసి మేయర్ సీటును కైవసం చేసుకుంది. త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లోను తమకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది.

విభజిత హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాస్త ఎంఐఎంకు ఎడ్జ్ ఉండే అవకాశం ఉన్నా..సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లలో మాత్రం..తమకు గెలుపు అవకాశాలు ఉంటాయని లెక్కలు వేసుకుంటున్నారట.

సైబరాబాద్ పరిధిలో తాము చేసిన అభివృద్ధి, మల్కాజ్ గిరి పరిధిలో చేసిన డెవలప్ మెంట్ ను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పక్కా ప్లాన్ చేస్తున్నారట. గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా అందుకు సిద్ధంగా ఉండాలని, గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఇప్పటికే గులాబీ బాస్ కేసీఆర్ పార్టీ నేతలను ఆదేశించినట్లు తెలుస్తోంది.

అందుకు అనుగుణంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటి నుంచే గ్రేటర్ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. మొత్తానికి రానున్న అసెంబ్లీ ఎన్నికలకు వయా గ్రేటర్ రూట్ మ్యాప్ ప్లాన్ చేస్తోంది గులాబీదళం.

# ఫోటో కొట్టండి.. గిఫ్ట్ పట్టండి

హైదరాబాద్, ఫిబ్రవరి 25, హైదరాబాద్‌లో ఎవరైనా తాగునీటిని వృథా చేస్తున్నారా. అయితే అది మీ కంట పడిందా.. మీకు ఒక గుడ్‌న్యూస్. ఎందుకంటే తాగు నీరు వేస్ట్ చేసే వారి పట్ల జీహెచ్ఎంసీ అధికారులు కొరఢా ఝుళిపించనున్నారు. నీటిని వృథా చేసే వారికి సంబంధించిన ఫోటోలను క్లిక్ మనిపించి.. ఆ ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. వారికి రూ.200 బహుమతి ఇవ్వనున్నారు. వచ్చేది వేసవి కావడంతో నీటి కొరత లేకుండా ఉండేందుకు అధికారులు ముందు జాగ్రత్తలు చేపడుతున్నారు.

ఎండాకాలం వచ్చిందంటే చాలు హైదరాబాద్ మహా నగరంలో తాగు నీటి కొరత ఏర్పడుతుంది. ఇళ్లల్లో ఉండే బోర్లు ఎండిపోయి.. తాగడానికి, కడుక్కోడానికి కూడా నీరు లేక నగరవాసులు అవస్థలు పడుతున్న సంఘటనలు గత కొన్నేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఇక వేసవిలో వాటర్ ట్యాంకర్లకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది. దీంతో భారీగా డబ్బులు ఖర్చు పెట్టినా వాటర్ ట్యాంకర్ దొరుకుతుందనే నమ్మకం కూడా ఉండదు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం వేసవి కాలం ప్రవేశించడంతో హైదరాబాద్ నగరంలో నీటి కటకట రాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఎవరైనా తాగునీటిని వేస్ట్ చేస్తుంటే.. ఒక్క ఫోటో తీసి పంపిస్తే.. అలా ఫోటో పంపించిన వారికి రూ.200 గిఫ్ట్‌గా అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఇందుకోసం పానీ యాప్‌ను వచ్చే నెల తొలి వారంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి.. ఆ ఫోటోలో ఉన్న లొకేషన్‌ను గుర్తించి.. వెంటనే వారిపై జరిమానాలు విధిస్తామని వెల్లడించారు. ఒకవేళ వారు ఫైన్ చెల్లించకపోతే.. వారు వాటర్ ట్యాంకర్ బుక్ చేస్తే అందకుండా బ్లాక్ లిస్ట్‌లో పెడతామని అధికారులు తీవ్ర హెచ్చరికలు చేస్తున్నారు.ఇండిపెండెంట్ ఇళ్లు, అపార్ట్‌మెంట్, కాలనీలు.. ఇలా ఎక్కడైనా నగర పరిధిలో ఎవరైనా తాగునీటిని వృథా చేస్తూ.. వాహనాలు కడుగుతుంటే.. మొబైల్‌తో ఒక్క ఫోటో తీసి.. తమకు పంపించాలని హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు నగరవాసులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన పానీ యాప్‌ను.. మార్చి మొదటి వారంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఆ ఫోటోను పానీ యాప్‌లో అప్‌లోడ్ చేసిన వారికి.. రూ.200 బహుమతిగా ఇస్తామని అధికారులు ప్రకటించారు. నీటిని వృథా చేసిన వారికి.. రూ.1000 నుంచి రూ.5000 వరకూ ఫైన్ విధిస్తామని వాటర్ బోర్డు అధికారులు హెచ్చరిస్తున్నారు.హైదరాబాద్ నగరంలోకి వందల కిలోమీటర్ల దూరం నుంచి.. జలాలను అధికారులు తీసుకువస్తున్నారు. అయితే ప్రతీ ఎండాకాలంలో ఒకవైపు నీరు లేక జనం అల్లాడిపోతుంటే.. మరికొందరు నగరవాసులు మాత్రం.. వాటిని భారీ ఎత్తున వృథా చేస్తున్నారు. ప్రభుత్వం ఒక కిలోలీటర్ నీటికి రూ.45 వరకు ఖర్చు చేస్తోంది. వాటిని ఇంటింటికీ నల్లా కనెక్షన్లకు నెలకు 20 కిలోలీటర్ల నీళ్లను ఫ్రీగా అందిస్తోంది.

ఇక మరిన్ని అవసరాలకు రూ.10 చొప్పున ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నీటిని వృథా చేయవద్దని అధికారులు.. నగరవాసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఒకవైపు హైదరాబాద్ నగరవాసులకు నీటి సరఫరా చేయడం ఆర్థికంగా ప్రభుత్వానికి భారం అయినప్పటికీ.. ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. చాలా మంది మాత్రం ఇళ్లను, వాహనాలను కడుగుతూ తాగేనీటిని చాలా వృథా చేస్తుండడంపై వాటర్ బోర్డు అధికారులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నీటి వృథాను అరికట్టేందుకు అధికారులతో తనిఖీలు చేపట్టడంతోపాటు.. నగరవాసులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించి.. ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఇటుక ధరలు ప్రియం...

## ట్రక్కు రూ.20వేలకు పైగా ధరలు

ఖమ్మం, ఫిబ్రవరి 25, ఇటుక ధరలు అకాశానంటుతున్నాయి.. ప్రజల అవసరాలను అసరాగా చేసుకున్న ఇటుక వ్యాపారులు ధరలను అమాంతంగా పెంచేస్తున్నారు.. క్రీస్తు శకం.. క్రీస్తు పూర్వం అన్నట్లుగా ఇందిరమ్మ ఇళ్లు రాక ముందు... ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన తరువాత అన్నట్లుగా బట్టీ వ్యాపారులు ధరలను కొండెక్కించారు. పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అందనంత ఎత్తుకు ఆ ధరలు పెరిగిపోయాయి.. ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన తరువాత ఇటుక ధరలు మూడు రెట్లు పెరిగినట్లు ప్రజలు చెబుతున్నారు. దీంతో ఇండ్లు కట్టుకోవాలనుకునే నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రతి ఇళ్లు నిర్మాణం చేయాలంటే ఇటుక చాలా అవసరం.. అందులో ఎర్ర ఇటుక లేకుండా ఏ ఇళ్లు కట్టలేము.. ఆ ఇటుకతో ఇళ్లు నిర్మాణం చేస్తేనే గట్టిదనం ఉంటుందని అందరు భావిస్తుంటారు. అయితే ఏ సైజు ఇళ్లు నిర్మాణం చేయాలన్న కనీసం 10వేల ఇటుక అవసరం అవుతుంది.. సింగిల్ బెడ్ రూమ్ కు సుమారు 10వేలు, డబుల్ బెడ్ రూమ్ ఇంటికి 15వేల నుంచి 20వేల ఇటుక అవసరం. నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు ఎర్ర ఇటుకతో ఇళ్లు నిర్మాణం చేయాలని భావిస్తారు. అందుకే ఇంటి నిర్మాణం చేసేవారు ముందుగా ఇటుక ను కొనుగోలు చేసేందుకు తొందరపడతారు. ఎర్ర ఇటుక ధరలు ఏడాదికేడాది అమాంతంగా పెరుగుతున్నాయి.. 2005 సంవత్సరంలో 2వేల ఇటుక ధర రూ.2వేల నుంచి రూ.3వేల వరకు ధర పలికేది. 2010 తరువాత రూ.4వేల నుంచి రూ.5వేలకు పలికేది. 2015 నుంచి 2024 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకముందు ట్రక్కు ఎర్ర ఇటుక రూ.5వేల నుంచి రూ.7వేల వరకు ధరలుండేవి. కానీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, గ్రామానికి 20 నుంచి 30 ఇండ్లను మంజూరు చేయడంతో లబ్ధిదారులందరికి ఇటుక అవసరమైంది.దీంతో లబ్ధిదారుల అవసరాన్ని అసరగా చేసుకున్న ఇటుక బట్టీల వ్యాపారులు ఇటుక ధరలను అమాంతంగా పెంచేశారు. 2024 డిసెంబర్ వరకు మంచి ఇటుక ట్రక్కు ఇటుక రూ.10వేలకు పెంచిన వ్యాపారులు, నెల వ్యవధిలోనే రూ.15వేలు, మరో నెలకు మరో రూ.5వేలను పెంచి ప్రస్తుతం 2వేల ఇటుక ధర రూ.20వేల నుంచి రూ.25వేల వరకు విక్రయిస్తున్నారు. రెండవ రకం ఇటుక 2వేల ఇటుక రూ.16వేల నుంచి రూ.18వేల వరకు విక్రయాలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసే నిరుపేదలకు ఇటుక ధరలు భారమవుతున్నాయి. ఒకోక్క ఇందిరమ్మ ఇంటికి చిన్ని ఇంటికి సుమారుగా 10వేల ఇటుక, కొంచె పెద్ద ఇంటికి 15వేల ఇటుక అవసరం అవుతుంది. దీంతో ఇటుకకే రూ.1,50,000 నుంచి రూ రూ.1,80,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.. దీంతో నిరుపేదలకు ఇటుక అధిక ధరలు తీవ్రంగా భారమవుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగానే సిమెంట్, ఐరెన్, ఇసుక ధరలను అమాంతంగా పెంచారని భావించి తక్షణమే ధరల నియంత్రణపై ఉపమంత్రివర్గాన్ని నియమించింది. రోజుల వ్యవధిలోనే ధరలను నియంత్రించింది. దీంతో సిమెంట్, ఐరెన్, ఇసుక ధరలు అదుపులోకి వచ్చాయి.కానీ ఇటుక ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయే తప్ప..ఇప్పటి వరకు అదుపులోకి రాలేదు. ఇటుక ధరలను పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. అధికారులు ఇటుక బట్టీల వైపు చూసే నాథుడే లేడు. దీంతో ఇటుక వ్యాపారులు అధిక ధరల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.. ప్రజలకు మాత్రం జేబులకు చిల్లు పడుతోంది.. కూసుమంచి మండలంలోని కూసుమంచి, తుర్కగూడెం, జుజ్జులరావుపేట సమీప గ్రామాల్లో ఇటుక బట్టీలు ఉన్నాయి. ఈ ఇటుక బట్టీలలో ధరలు విఫరీతంగా పెరుగుతున్నాయి. సామాన్యులు కొనలేని పరిస్థితిలో ఇటుక ధరలను వ్యాపారులు పెంచేసి సొమ్ము చేసుకుంటున్నారు.మండల కేంద్రానికి అతి దగ్గరలో ఇటుక బట్టీలు ఉన్నప్పటికి సంబంధిత రెవెన్యూ, పర్యావరణ, పంచాయతీ రాజ్, చిల్డన్స్ వ్ఫెర్ అధికారులు పరిశీలించిన దాఖలాలు లేవు. కనీసం ధరల నియంత్రణ పై ద్రుష్టి సారించడం లేదు. దీంతో తీవ్ర స్థాయిలో విమ్మర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ఇటుక బట్టీలను తనిఖీ చేసి వ్యాపారులతో చర్చించి, ధరలను నియంత్రించాలని, నిరుపేదలకు సహాయం చేయాలని పలువురు కోరుతున్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా..? ఇటుక బట్టీలను తనిఖీ చేస్తారా..? చూద్దాం..

# మటన్ షాపుల్లో కనిపించని పరిశుభ్రత

కరీంనగర్, ఫిబ్రవరి 25, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మటన్ షాపుల నిర్వహణపై ప్రజల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ నిబంధనలు, ఆహార భద్రతా ప్రమాణాలు అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.వేములవాడలో మటన్ షాపుల నిర్వ హణపై కఠిన చర్యలు తీసుకోవడం, పూర్తిస్థా యి కబేలా నిర్మాణాన్ని వేగవంతం చేయడం కాలానుగుణ అవసరంగా మారింది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకుండానే కొంతమంది వ్యాపారులు మాంసం విక్రయం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ పరిధిలో మటన్ షాపు నిర్వహించాలంటే సంబంధిత మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి. కానీ కొందరు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దుకా ణం పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే లైసెన్స్ జారీ చేయాలి.అదనంగా, ఆహార భద్రతా ప్రమాణాల ప్రకారం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ తప్ప నిసరి. లైసెన్స్ నంబర్‌ను దుకాణంలో స్పష్టం గా ప్రదర్శించాలి. జంతువుల వధ అనుమతిప్రాప్తకబేలా (స్లాటర్ హౌస్)లో వెటర్నరీ వైద్యుల పర్యవేక్షణలో జరగాల్సి ఉంటుంది. ధృవీకరించని మాంసం విక్రయం చేయడం చట్టవిరుద్ధం.మటన్ షాపులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం, లైసెన్స్ లేని దుకాణాల ను గుర్తించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం మున్సిపల్ అధికారుల బాధ్యత. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత కూడా వారి పైనే ఉంటుంది. అయితే పట్టణంలో పర్యవేక్షణ వ్యవస్థకు శ్రీకారం చుట్టి పూర్తి స్థాయిలో అమలు చేయాలనే అభిప్రా యం వ్యక్తమవుతోంది.పరిశుభ్రత లేని వాతావరణంలో విక్రయిం చే మాంసం వల్ల ఫుడ్ పాయిజనింగ్, టైఫాయి డ్, కలరా, జాండిస్ వంటి వ్యాధులు వ్యాపిం చే ప్రమాదం ఉంది. సాల్మోనెల్లా, ఈకోలై వం టి బాక్టీరియా ద్వారా పేగు సం బంధిత ఇన్ఫెక్షన్లు సంభవించే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతారు.వేములవాడ పట్టణంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బహుళ అవసరాల మార్కెట్ సముదాయం నిర్మాణానికి శ్రీకా రం చుట్టారు. ఇందులో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ విభాగాలతో పాటు కబేలా నిర్మా ణం కూడా ప్రతిపాదించారు. అయితే నిధుల లభ్యత లేక పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుతం నిర్మాణం అసం పూర్ణంగా ఉండటంతో వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ పాలకవర్గం ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొర వ తీసుకొని స్లాటర్ హౌస్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాసర విద్యార్థిని ఆత్మహత్య



నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటి లో ఈ1 మొదటి సంవత్సరం చదువుతున్న వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థులందరూ క్లాస్ రూమ్ లకు వెళ్ళాక హాస్టల్ రూములో ఎవరూ లేని సమయంలో యమున గర్ల్స్ హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థినిని హుటాహుటిన బైసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు ధృవీకరించారు..

## వైభవంగా బాలాంజనేయ స్వామికి ఆకు పూజ, అభిషేకం

బద్వేలు  బద్వేల్ మున్సిపాలిటీ పరిధి పోరుమామిళ్ల రోడ్డు బసవి వీధిలో వెలిసిన శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ పూజారి ఆధ్వర్యంలో తెల్లవారుజామును వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం,సింధూరం అర్చన, ఆకు పూజతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య తో పాటు పలువురు తెలిపారు, మంగళవారం స్వామివారి ప్రత్యేక ఉభయ దాతలుగా వాకల శేషమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో స్వామివారికి సింధూరం అర్చన, ఆకు పూజతో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు, అనంతరం ఉభయ దాతలకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు

# శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్ పై సస్పెన్షన్ వేటు


అమరావతి శ్రీకాకుళం మునిసిపల్ కమిషనర్ పై సస్పెన్షన్ ప్రభుత్వం వేటు వేసింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి అతిసార ప్రబలడానికి కారణమైన కమిషనర్ పై చర్యలు తీసుకుంది. ఉన్నతాధికారుల నివేదిక తర్వాత కమిషనర్ కూర్మా రావు ను సస్పెండ్ చేస్తూ మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు.

## నకిరేకల్ లో ఇంటర్ పరీక్షలు

నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నకిరేకల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , గురుకుల పాఠశాలలో రెండు సెంటర్లను నిర్వహించారు. విద్యార్థులను అధికారులు చెక్ చేసి లోపటికి అనుమతిస్తున్నారు.  ఎగ్జామ్ సెంటర్ల వద్ద వని144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ఒక్క నిమిషం లేట్ అయిన నిబంధన తొలగించి ఐదు నిమిషాల వరకు పొడిగించారు. ఎగ్జామ్ నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




వరంగల్ ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 ఃబిఎూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ  52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు  ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.

1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.
2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.
3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ ఆదేశించారు.

ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీపీ హెచ్చరించారు.

# తెలంగాణ లో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

## డీజీపీకి బీజేపీ వినతి పత్రం



హైదరాబాద్ రాష్ట్రంలో శాంతిభద్రతలు అడుగంటాయి., హిందూ సమాజంపై వరుస దాడులు జరుగుతున్నాయని తెలంగాణ బీజేపీ నేతలు బుధవారం నాడు డీజీపీ శివధర్ రెడ్డిని కలిసి బిజెపి పక్షాన వినతిపత్రం సమర్పించారు.

బాన్సువాడలో హిందువులపై అక్రమ కేసులు బనాయించడం, కామారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి, రుద్రూర్లో మహిళా న్యాయవాదిపై మతోన్మాదుల దౌర్జన్యం... ఇవన్నీ రాష్ట్రంలో అడుగంటిన చట్టబద్ధ పాలనకు ప్రత్యక్ష నిదర్శనాలని బీజేపీ రాష్ట్ర అధక్షుడు రామచంద్రరావు అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి  నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న 'ఓటు బ్యాంకు' మరియు 'బుజ్జగింపు' రాజకీయాల వల్లే రాష్ట్రంలో తీవ్రవాద, అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నాయి.

నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో బిజెపి పక్షాన రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని డీజీపీ కి స్పష్టం చేశామని అయన అన్నారు.

# నంద్యాల టౌన్‌లో గంజాయి అక్రమ రవాణా....

## ఇద్దరు అరెస్ట్, 2 కిలోల గంజాయి స్వాధీనం



నంద్యాల ఫిబ్రవరి 25 ప్రభుత్వము గాంజా మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో భాగముగా ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ఆపరేషన్ "వజ్ర ప్రహార్" అను కార్యక్రమములో భాగముగా  నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ అఎ గారు, వారి సిబ్బంది కలిసి, విశ్వసనీయ సమాచారం ఆధారంగా నంద్యాల టౌన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించి, వారిని అరెస్టు చేసి, వారి నుండి సుమారు 2 కేజి ల గంజాయిని మరియు రెండు సెల్ ఫోన్ లను స్వాధీనము చేసుకోడమయినది.  జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి  ఉంచాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నంద్యాల ఎస్డిపిఓ శ్రీ ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్ గారి పర్యవేక్షణలో 24.02.2026 తేదీ సాయంత్రం 17.00 గంటలకు నంద్యాల టౌన్ జగజ్జనని నగర్, చెరువుకట్ట , మల్లెలమ్మ గుడి వెనుక ప్రాంతంలో దాడి నిర్వహించగా దాసరి కళ్యాణ్ (22 సం.), సన్ /ఆఫ్ వెంకటేశ్వర్లు, నివాసం: బైటిపేట, ప్రస్తుతం నందమూరి నగర్, నంద్యాల మండలంమాందాపురం మనోహర్ (23 సం.),  సన్ /ఆఫ్ లేట్ నరసింహుడు, నివాసం: బైటిపేట, నంద్యాలఅను వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 2 కిలోల గంజాయి మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడమైనది.వారి ఇద్దరిలో ఒకరైన దాసరి కళ్యాణ్ పై గతంలో సారాయి కేసు కూడా వున్నది.గత కొద్ది రోజుల క్రితము నుండి వారు మద్యం త్రాగడము మరియు గంజాయి ఇతర చెడు అలవాట్లకు లోనై, జల్సాలు చేస్తూ, గంజాయి సేవిస్తూ తిరుగుతూ ఉండేవారు. ఆ క్రమములో వారు అప్పుడప్పుడు గంజాయి కోసం వైజాగ్ దగ్గర గల అరకుకు వెళ్ళి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి ఐఉ 4 వేల రూపాయలకు కొనుగోలు చేసి నంద్యాలకు తెచ్చుకొని వారు ఇద్దరు సమానముగా గంజాయి పంచుకొని, ఇక్కడ 10 గ్రాముల ప్రకారము చిన్న చిన్న ప్యాకెట్స్ గా తయారు చేసి, 100 గ్రాముల ప్యాకెట్ సుమారు ఖీబ 2000/- రూపాయల చొప్పున అధిక లాభము వచ్చేలా నంద్యాల టౌన్ లో కాలేజీ విద్యార్థులకు, సాధువులకు మరియు నంద్యాల టౌన్ లో అక్కడక్కడ గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నారు. గంజాయి విక్రయాన్ని అడ్డుకుని నిందితులను పక్క సమాచారంతో పట్టుకున్న నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఉ. సుధాకర్ రెడ్డిని, వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ  ప్రత్యేకంగా అభినందించారు.

# పాలేరు లో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఖమ్మం పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి.నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో అధికారులు ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 693 మంది కాగా సెకండ్ ఇయర్ విద్యార్థులు 721 మంది పరీక్షలు రాయనున్నారు.సీసీ కెమెరాల నిఘా లో అధికారులు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.నిముషం నిబంధన ఉండటంతో ఉదయం 8.30 కే విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు.

# యర్రగొండపాలెంలో సీఎం చంద్రబాబు పర్యటన



మార్కాపురం  యర్రగొండపాలెం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పర్యటించారు. రూ.456 కోట్లతో చేపట్టనున్న వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు దోర్నాల మండలం, గంటవానిపల్లిలో శంకుస్థాపన చేశారు. అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సురవరం గండివీరారెడ్డి అనే రైతులతో కలిసి ఫీడర్ కెనాల్ పనుల్ని పరిశీలించారు. ప్రాజెక్టు నమూనా పరిశీలన అనంతరం పనులపై అధికారులతో సమీక్షించారు.

వెలిగొండ టన్నెళ్ల పనులతో పాటు క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్న వేర్వేరు ప్రాంతాల్లోని అధికారులతో వీడియోకాన్ఫరెన్సు ద్వారా సీఎం మాట్లాడారు.



### కలియుగ దైవం జోలికి వెళితే అదే గతి పడుతుంది

### టిటిడి మాజీ బోర్డు సభ్యులు "బక్కని నర్సింహులు" సంచలన వ్యాఖ్యలు

### హిందూ ధర్మం పట్ల తండ్రి వైఎస్, కొడుకు జగన్ ది అదే దారి

కేవలం లాభాపేక్షతోనే కాకుండా, హిందూ ధర్మం పట్ల ఉన్న వ్యతిరేకతతోనే ఒక సిండికేట్‌గా ఏర్పడి తిరుపతి పవిత్ర లడ్డూను కల్తీ చేశారని ఈ మహా పాపం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను ఊరికే వదిలిపెట్టదని తప్పకుండా శిక్ష అనుభవించక తప్పదని తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ బోర్డు సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు సుంచలన వ్యాఖ్యలు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో బక్కని స్థానిక మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన తిరుమల లడ్డూ కల్తీ ఉదంతాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహాపాపంగా అభివర్ణిస్తూ అసెంబ్లీలో ఆధారాలతో సహా సమగ్ర వివరాలు వెల్లడించారనీ బక్కని గుర్తు చేశారు. దాదాపు 20 కోట్ల కల్తీ లడ్డూలను భక్తులకు పంపిణీ చేసి, కోట్ల మంది హిందువుల విశ్వాసాలతో ఆడుకున్నారని, ఇది కేవలం అవినీతి మాత్రమే కాదని, వ్యవస్థీకృత నేరమని బక్కని మండిపడ్డారు.ఐదేళ్లలో సుమారు 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని నిబంధనలకు విరుద్ధంగా సేకరించి, రూ. 231 కోట్లకు దోచేశారని సీఎం లెక్కలతో సహా నిరూపించారన్నారు. కేవలం లాభాపేక్షతోనే కాకుండా, హిందూ ధర్మం పట్ల ఉన్న వ్యతిరేకతతోనే ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్‌డీడీబీ నివేదిక ద్వారా బయటపడిన ఈ వాస్తవాలను గత పాలకులు తొక్కిపెట్టే ప్రయత్నం చేశారని, ఆ భగవంతుడి సంకల్పం వల్లే ఈ నిజం నేడు బయటపడిందని బక్కని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు సిట్ విచారణ కొనసాగుతోందని, అక్రమార్కులు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. కేవలం లడ్డూ కల్తీ మాత్రమే కాకుండా, గత ఐదేళ్ల టీటీడీ పాలనలో జరిగిన ఇతర అక్రమాలను వెలికితీసేందుకు ఒక ఏకసభ్య కమిటీని నియమించినట్లు బక్కనీ ఈ సందర్భంగా మీడియాకు వెల్లడించారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా చేసి, తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని ఆయన పునరుద్ఘాటించారు. తిరుమల ఆలయ గౌరవ మర్యాదలను కాపాడేందుకు భవిష్యత్తులో అత్యంత కఠినమైన చట్టాలను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారనీ,  తిరుమలను మళ్లీ ఆధ్యాత్మిక కేంద్రంగా పూర్వవైభవం తీసుకువస్తామని భరోసా ఇచ్చారు.

# క్లస్టర్ బేస్డ్ విధానంలో పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన!

## జాబ్ మేళాల ద్వారా ఇప్పటివరకు 1.08 లక్షల మందికి ఉద్యోగాలు

## ఇండస్ట్రీ టై అప్ తో స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలకు చర్యలు

## సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ పై న్యూ సౌత్ వేల్స్ వర్సిటీతో ఒప్పందం

## న్యాక్ బలోపేతం ద్వారా ప్రపంచస్థాయి భవన నిర్మాణ కార్మికులను తయారుచేస్తాం

## శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి: సూపర్ -6లో ఇచ్చిన తొలి హామీ 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన. ఒకేరాష్ట్రం, ఒకేరాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రజాప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్లస్టర్ బేస్డ విధానాన్ని తీసుకొని ముందుకు వెళ్తున్నాం. ఇప్పటికే సుమారు 22 క్లస్టర్లను గుర్తించామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు ఏమేరకు ఆశించిన ఫలితాలు ఇస్తున్నాయి, శిక్షణా కేంద్రాల పనితీరు, ఉద్యోగావకాశాలు, ప్రతిపాదిత నూతన పారిశ్రామిక భాగస్వామ్య వివరాలపై ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ,, యార్లగడ్డ వెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వెంకటరాజు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... రాయలసీమ, అనంతపురంలలో ఆటోమోటివ్ క్లస్టర్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, సిమెంట్ క్లస్టర్, కడప, చిత్తూరులో ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్, నెల్లూరులో గ్లాస్, ఏసీ క్లస్టర్ వస్తోంది. ప్రకాశం జిల్లాలో కంప్రెస్డ బయోగ్యాస్ క్లస్టర్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ క్లస్టర్, గోదావరి జిల్లాలో ఆక్వా క్లస్టర్, ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్ మ్యానుఫ్యాక్చరింగ్, స్టీల్ క్లస్టర్ వస్తున్నాయి. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ కూడా వస్తున్నాయి. ఆయా క్లస్టర్లలో వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ చాలా అవసరం.కేవలం బేసిక్ మ్యానుఫ్యాక్చరింగ్ మాత్రమే కాకుండా అనుబంధ తయారీ యూనిట్లు కూడా అదే క్లస్టర్ లోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. యాపిల్ మొబైల్ సంస్థ డిజైనింగ్, మార్కెటింగ్ చేస్తుంది. మ్యానుఫ్యాక్చరింగ్ ఫాక్స్ కాన్ చేస్తుంది. అయితే అన్ని కాంపొనెంట్ లను ఫాక్స్ కాన్ తయారు చేయదు. 2వేలమంది సప్లయర్స్ దగ్గర నుంచి ఫాక్స్ కాన్ కాంపొనెంట్స్ కొనుగోలు చేస్తుంది. వారందరినీ ఒక ఎకోసిస్టమ్ లోకి తీసుకురావాలన్నది మా ఆలోచన. మరొకటి గ్లాస్ మ్యానుఫ్యాక్చరింగ్. భారతదేశంలో గ్లాస్ వినియోగం పెరుగుతోంది. ఇందుకు సంబంధించిన పరిశ్రమలను ఒకే క్లస్టర్ లోకి తీసుకురావాల్సి ఉంది. మరొకటి సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్. వేఫర్ మ్యానుఫ్యాక్చరింగ్ కు సంబంధించి ఉత్తరాంధ్రకు కొన్ని, రాయలసీమకు కొన్ని పరిశ్రమలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించి యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (సిడ్నీ)తో సంప్రదించి ర్యాపిడ్ ప్రొటోటైపింగ్ టెస్టింగ్, డిజైన్ సెంటర్ ను తిరుపతి ఐఐటికి తీసుకురావడానికి కృషిచేస్తున్నాం. క్లస్టర్ విధానంలో వర్టికల్ అంటే వివిధ రకాల కంపెనీలను తీసుకురావడం. హారిజంటల్ అంటే ఎడ్యుకేషన్. అందులో స్కిల్ డెవలప్ మెంట్ కీలకమైన పాత్ర పోషిస్తుంది. కోర్సులను అప్ గ్రేడ్ చేయాల్సి ఉంది. సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ కు సంబంధించిన బీ.టెక్, ఎం.టెక్, రిసెర్చ్ ప్రోగ్రామ్ లను ప్రవేశపెట్టేందుకు తిరుపతి ఐఐటి డైరెక్టర్ తో మాట్లాడుతున్నాం. క్లస్టర్ లో టెస్టింగ్, సర్టిఫికేషన్ సౌకర్యాలను కల్పించాల్సి ఉంటుంది. భారతదేశంలో తయారయ్యే వంద ఏసీలలో 50 ఆంధ్రప్రదేశ్ లోనే తయారవుతున్నాయి. భారీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్ కృషితో డైకిన్, ఎల్ జీ, బ్లూస్టార్ వంటి కంపెనీలు వచ్చాయి. దీనివల్ల రాబోయే రెండేళ్లలో ఏపీలో ఏసీల ఉత్పత్తి 70శాతానికి పెరుగుతుంది. నేను వాళ్లను కలిసినపుడు ఐటీఐలను తమ యూనిట్లకు అనుసంధానించాలని కోరారు. కరిక్యులమ్, ఎక్విప్ మెంట్ తామే ప్రొవైడ్ చేసి, గైడ్ చేస్తామని, ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయాలని చెప్పారు. కీలకమైన హీట్ పంప్ తయారీ, టెస్టింగ్ ఫెసిలిటీ ఇక్కడే ఏర్పాటు చేయాలని కోరారు. యూరప్ పంపి ఒక్కొక హీట్ పంప్ టెస్ట్ చేయడానికి సుమారు 5లక్షల యూరోలు అవుతుంది. అందుకు అవసరమైన ఎకోసిస్టమ్ ను స్థానికంగా ఏర్పాటు చేయాల్సి ఉంది.రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుచేయడానికి ఎంవోయూ చేసుకున్న 760 పరిశ్రమలను మంత్రుల బృందం ట్రాక్ చేసింది. జీవోఎంలో నాతోపాటు పరిశ్రమల మంత్రి భరత్, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్ సభ్యులుగా ఉన్నాం. వారందరితో చర్చలు జరిపి వారికి కావాల్సిన కోర్సులు, మ్యాన్ పవర్ పై మ్యాపింగ్ చేశాం. దీనిపై ఒక్కొక సెక్టార్ కు ఒక్కొక ఇండస్ట్రీ లీడర్ ను గుర్తించి వారికి బాధ్యత అప్పగిస్తున్నాం. సిస్టమాటిక్ గా 22 క్లస్టర్లలో ఎకోసిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం. సుజలాన్ తో మాట్లాడి 5 గ్రీన్ ఎనర్జీ ల్యాబ్ లు ఏర్పాటుచేసి, ఏటా 12వేలమంది టెక్నీషియన్లకు విండ్ ఎనర్జీలో శిక్షణ ఇస్తున్నాం. ఏఐ అడ్వాన్స్ డ్ ట్రైనింగ్ కోసం మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ తో ఒప్పందం చేసుకున్నాం. రాయల్ ఎన్ ఫీల్డ్ ఒక ఐటీఐని ఎడాప్ట్ చేసుకుని వారికి కావాల్సిన సాంకేతికతతో మెకానిక్ లకు శిక్షణ ఇస్తుంది.యువగళం పాదయాత్రలో ఆటో మెకానిక్ లు, టూవీలర్ మెకానిక్ లను కలిశాను. ప్రస్తుతం టెక్నాలజీ అప్ గ్రేడ్ అయినందున కొత్త సాంకేతికతలపై వారికి కావాల్సిన ట్రైనింగ్ అందించడానికి ఇండస్ట్రీతో టై అప్ కావాల్సి ఉంది. ఈ నెలలోనే సెయింట్ గోబిన్స్ తో ఒక ఒప్పందం కుదుర్చుకుంటున్నాం. న్యాక్ లో ఫాల్ సీలింగ్ అండ్ డ్రైవ్ ఆన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేస్తున్నాం. ఆసియన్ పెయింట్స్ ఆధ్వర్యాన మరో సీఓఈ, ఎల్ అండ్ టీ ఆధ్వర్యాన అంతర్జాతీయస్థాయి మ్యాన్ పవర్ పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నాం. అల్ట్రాటెక్, శ్రీ సిమెంట్స్ తో మాట్లాడాం. సిమెంట్ ఎకోసిస్టమ్ లో కూడా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తున్నాం.ప్రతి నియోజకవర్గంలో 3నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు 1587 జాబ్ ఫెయిర్లు నిర్వహించగా, 11,373 కంపెనీలు పాల్గొని 1,08,747 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది. జాబ్ మేళాల్లో ఎమ్మెల్యేలంతా భాగస్వాములు కావాలి. ప్రస్తుతం లిఫ్ట్ మెకానిక్ ల షార్టేజీ ఎక్కువగా ఉంది. నెలకు 30వేలు జీతం ఇస్తామన్నా ఆ టెక్నీషియన్లు దొరకడం లేదు. ఎలక్ట్రీషియన్లు, క్వాలిటీ ప్లంబర్లకు కూడా తీవ్రమైన కొరత ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఎస్ఎస్ డీసీ, సీడాప్, న్యాక్ ద్వారా 73వేలమందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చాం. అందులో 40వేలమందికి ఉద్యోగాలు లభించాయి. కులవృత్తులను ప్రోత్సహించేందుకు గౌరవ ప్రధానమంత్రి పీఎం విశ్వకర్మ పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. బీసీ సంక్షేమ మంత్రి, ఎంఎస్ఎంఈ మంత్రులతో మాట్లాడి ఇప్పటికే 1.89 లక్షలమందికి అందులో శిక్షణ ఇచ్చాం. క్యాంపస్ లలో ఏఐ, మిషన్ లెర్నింగ్ పై యాడ్ ఆన్ కోర్సులు తీసుకువచ్చి, 3.11 లక్షలమందికి శిక్షణ ఇచ్చాం. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్కిల్ సెన్సస్ పై విస్తృతంగా చర్చించారు. మంగళగిరిలో స్కిల్ సెన్సస్ చేపట్టాలని ప్రయత్నించినపుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ఆ అనుభవంతో స్కిల్ ఎసెస్ మెంట్ చేయాలని నిర్ణయించాం. అందులో భాగంగా త్వరలో నైపుణ్యం పోర్టల్ ప్రారంభించబోతున్నాం. ఇందులో ఆధార్ బేస్డ క్రెడెన్షియల్ వెరిఫికేషన్ తోపాటు, బిల్డ్ యువర్ ఓన్ రెస్యూమ్ కాలమ్ ద్వారా విద్యార్థులు తమ రెస్యూమ్ ను అప్ లోడ్ చేయడంతో అప్ గ్రేడ్ చేయవచ్చు. ఇందులో ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఏఐ బేస్డ స్కిల్ కోర్సులను కూడా నేర్చుకోవడానికి అవకాశం కల్పిస్తాం. కాన్వర్సేషన్ ఏఐ టూల్ ద్వారా సెల్ఫ్ ఎసెస్ మెంట్ చేసుకోవడానికి ఇందులో అవకాశం ఉంటుంది. ఏసీ మెకానిక్ నుంచి ఏఐ ఇంజనీర్ వరకు ఎసెస్ మెంట్ కు అవకాశం కలుగుతుంది. ప్రపంచంలోనే తొలిసారిగా ఇటువంటి పోర్టల్ ను ప్రవేశపెట్టబోతున్నాం. మార్చి చివరి నాటికి ఇది పూర్తిస్థాయిలో సిద్ధమవుతుంది. ఏఐ బేస్డ ఎగ్రిగేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలను కూడా ఇందులో అందుబాటులో ఉంచుతాం. ఏఐ ట్యూటర్ ద్వారా ఇంటర్వ్యూలకు శిక్షణ కూడా ఇస్తాం.

## విద్యార్థులకు సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలిజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 :** ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో సులభంగా జీర్ణమయ్యే పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి, మహాత్మ జ్యోతిబాపూలే అధికారి శ్రీధర్ లతో కలిసి సంక్షేమ శాఖల వసతి గృహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సులభంగా జీర్ణమయ్యే పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, ఆహారం తయారీ సమయంలో వంట చేసేవారు శుభ్రత నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నోడల్ అధికారులు, జిల్లా అధికారులు తమ పరిధిలోని వసతి గృహాలను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఏ జిల్లాలో లేనివిధంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, అన్ని గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు బయటి ఆహారం తినకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పరీక్షల సమయం అయినందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే సంబంధిత మున్సిపాలిటీ కమిషనర్/మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఉత్తమ ఫలితాల సాధన దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా సత్తురి ఆంజనేయులు గౌడ్




హైదరాబాద్ ఫిబ్రవరి 25;తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా వెల్దండి గ్రామానికి చెన్దిఒన సత్తురి ఆంజనేయులు గౌడ్ నియమిర్తులైనారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి రాజ్య సభ సబ్యులు ఆర్.కృష్ణయ్య బిసి భవన్ లో జరిగిన కార్యక్రమం లో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రము లోని బిసిల సమస్యలపై ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు.బిసి లకు 42 శతం రిజర్వేషన్ ఇస్తామని వాగ్దానం చేసిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేకుంటే రానున్న ఎన్నికల్లో బిసిల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని హెచ్చ రించారు.అనంతరం ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తనపై గల నమ్మకతో తనక్కు ఈ పదవిని అప్పగించిన ఆర్. కృష్ణయ్య కు అందుకు సహకరించిన డా.అరుణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బస్టాండలో బంగారం దొంగిలించిన మహిళ అరెస్ట్ రిమాండ్

## జోగిపేట సిఐ అనిల్ కుమార్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** సంగారెడ్డి జిల్లా జోగిపేట బస్టాండ్ లో ఈనెల 19న, అల్లాదుర్గం మండల కేంద్రానికి చెందిన, చేకూరి లక్ష్మి అనే మహిళ, జోగిపేట బస్టాండ్ లో దిగి, హైదరాబాద్ బస్సు ఎక్కడానికి ప్రయత్నించగా, మెదక్ జిల్లా కొల్చారం, మండల పరిధిలోని, ఘనపూర్, గ్రామానికి చెందిన, వడ్డే హనుమమ్మ,( 46) బంగారం పరుసు దొంగిలించగా, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, జోగిపేట పోలీసులు బృందం సంజీవులు, వీరేశం,సురేష్, అనే కానిస్టేబుళ్లు బృందంగా ఏర్పడి, దర్యాప్తు చేయగా, బంగారం దొంగిలించిన మహిళా వద్ద, 13, తులాల బంగారూ నగలు స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి, రిమాండ్ కు పంపినట్లు, జోగిపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్, అనిల్ కుమార్, సీసీ కెమెరా ఆధారంగా, పోలీస్ సిబ్బందికి, ఆయన కృతజ్ఞతలు తెలిపారు...

## జమ్మికుంట మున్సిపాలిటీ లోని పలు వార్డులను సందర్శించిన చైర్మన్ వైస్ చైర్మన్



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పలు వార్డులను సందర్శించిన నూతన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్),వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ వార్డులలో పలువురు వర్షాల సమయంలో డ్రైన్ సమస్య రానున్న ఎండాకాలం నీటి ఎద్దడి గురించి వివరించగా సానుకూలంగా స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ రోడ్డు డ్రైన్ కోసం కృషి చేస్తామని నీటి సమస్య తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకని



రాజు, అజయ్,పరశురామ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు....

# సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు:జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్

**చారిత్రక నిర్ణయంతో 7 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు 17 లక్షల మందికి ఆరోగ్య భరోసా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారికి నగదు రహిత చికిత్స పథకం అమలుకై టి.జి.వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు**

ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ.హెచ్.ఎస్- నగదు రహిత చికిత్స పథకం, రూ.1.20 కోట్ల ప్రమాద కోట్ల మూలనిధితో పథకానికి నేపథ్యంలో అన్ని ఉద్యోగ వర్గాల చిరకాల వాంఛను నెరవేర్చారంటూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఎ.



ఖాదర్ గార్లు గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని వారు కొనియాడారు. 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్స లను పొందే విధంగా ఉద్యోగులు, పెన్షనర్లకు అవకాశం లభించడం ఎంతో ఆనందదాయకం అని తెలిపారు. చారిత్రక నిర్ణయంతో 7 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు 17 లక్షల మందికి నగదు రహిత ఆరోగ్య భరోసా లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా కేబినెట్ మంత్రివర్యులకు, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి, ఇట్టి ప్రయోజనాలను సాధించటంలో కృషి సలిపిన టి జి వో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బి.శ్యామ్ గార్కి నిండైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న, ట్రెజరర్ వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్ , సంయుక్త కార్యదర్శులు డాక్టర్. క్రొత్త విద్యా సాగర్, శ్రీరామ్, సరస్వతి గారు పాల్గొన్నారు.

# పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు




**ప్రజాబలం దినపత్రిక వేములవాడ ఫిబ్రవరి -25**వేములవాడ పట్టణంలోని మంగళవారం రాత్రి సమయంలో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్ట్ పోలీస్ లతో దురుసుగా ప్రవర్తించిన పవన్ కళ్యాణ్, రాహుల్, సుమన్, అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ప్రజల శాంతి భద్రతలను కాపాడే క్రమంలో రాత్రి వేళలో అనవసరంగా రోడ్లపై గుమిగూడటం బైకులపై తిరగటం వంటివి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజల శాంతిభద్రతకు ఎలాంటి ఆటంకం కలిగించిన కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కట్టి ప్రజలకు, చిరు వ్యాపారులకు న్యాయం చేయండి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 ఫిబ్రవరి 2026**సమాజంలో ప్రజలు తమను తాము ఎలా వ్యవస్థీ కృతం చేసుకుంటు అధికారం, వనరుల కోసం ఎలా పోటీ పడతారు మరియు సామాజిక రాజకీయ సంబంధాలను ఎలా నిర్వహిస్తారో తెలిపే విధానం కొరకు ఆవిర్భవించిన సంస్థ ది సిటిజన్స్ కౌన్సిల్ అని సంస్థ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తెలియ పరచారు. అందులో భాగంగా వీధి విక్రేతల జీవనోపాధి రక్షణ మరియు వీధి అమ్మకాల నియంత్రణ చట్టం 2014 ప్రకారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అంటే ప్రజలకు ఎలాంటి అవరోధాలు లేకుండా వివిధ రకాల వ్యాపార కార్యకలాపాలు ఒకే చోట కేంద్రీకృత ప్రదేశంలో అందుబాటులో ఉండేలా, విక్రేతలు వ్యాపారం చేసుకునే ఆధునిక మార్కెట్ వ్యవస్థ కల్పించమని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేయడం జరిగినది. అప్పటి వరకు వీధి వ్యాపారులపై దౌర్జన్య కర పద్ధతి పాటించ వద్దని మరియు విక్రేతలు తమ వ్యాపారం ద్వారా రహదారి బాటసారులకు, కార్, ద్విచక్ర వాహన దారులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని హితవు చెప్పడం జరిగినది. సంబంధిత విషయమై కొంత మంది వసూలు దారు తొత్తులు విపరీత ధోరణి అవలంబిస్తూ మా సంస్థ పై బురద చల్లటం చేస్తున్నారని, 2019 లో మణికొండ మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత ఏప్రిల్ 2025 వరకు చట్ట పరిధిలో లేని విధముగా తాయి బజార్ పేరిట టెండర్లు జారీ చేసి, వీధి వ్యాపారుల నుండి రుసుము వసూలు చేసి వారిని ప్రోత్సహించిన అధికారుల అడుగులకు మడుగులు వత్తిన దళారులు ఈరోజు చిరు వ్యాపారుల జీవితాలను వీధుల పాలు చేస్తున్నను గమ్మున ఉండడం విషయమై స్థానిక నివాసులు మంచి చెడు ఇంగిత జ్ఞానం కలిగి ఉన్నందు వలన ఇట్టి దళారుల మాటలకు అసలు విలువ నివ్వరణి ప్రగాఢ విశ్వాసంతొ ఉన్నామని తెలియ జేసినారు. వీధి వ్యాపారులు నగర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తు తక్కువ ధరలకు సరుకులు అందిస్తూ తమ కుటుంబాలను పోషించుకొంటూ చట్టబద్ధ రక్షణ లేకపోవడం వలన వారు ఆర్థిక, సామాజిక ఒత్తిడికి గురవుతున్నారు. కావున వీధి అమ్మకాల నియంత్రణ చట్టం 2014 అమలు చేయడానికి వెంటనే టౌన్ వెండింగ్ కమిటీలు వేసి చట్టబద్ధత కలిగిన వెండింగ్ జోన్లు గుర్తించాలనీ, సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వ్యాపారులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలనీ అధికారులకు హితవు పలుకుతూ జారీ చేసిన పత్రికా ప్రకటన.

# సమస్యల పరిష్కారానికి కృషి జోగిపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి



**ఆందోల్ నియోజకవర్గం ప్రసనేది ఫిబ్రవరి 25 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** జోగిపేట మున్సిపల్ పరిధిలోని, 12వ వార్డులో మంగళవారం వార్డు కౌన్సిలర్, కోరబోయిన సరస్వతి, ఆధ్వర్యంలో ఇంటింటికి జరుగుతూ, వార్డులోని పారిశుద్ధ సమస్య, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాల, సమస్యను, వార్డుకు వచ్చిన కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి, వెంటనే సమస్యలను పరిష్కారం చేయాలని, మున్సిపల్ అధికారులను ఆదేశించారు, ఈ సందర్భంగా ఆయన 12వ వార్డులో, ఇంటింటికి కలియ తిరుగుతూ, వార్డు ప్రజలు చెప్పే సమస్యలను సవివరంగా వింటూ, ఆయన వెంట వచ్చిన మున్సిపల్ అధికారులకు తెలియజేసి, పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, వార్డులో ముఖ్యమైన సమస్య అయినా, డాకూరి రోడ్డు నుండి రాజరాజేశ్వరి మందిరం వరకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్డు అలాగే వార్డులోని ముఖ్య సమస్యగా ఉన్న, కందకం పైన సిసి రోడ్డు కావాలని అడగగా, మంత్రి కృషితో త్వరలోనే సమస్య పరిష్కారానికి ఆ దిశగా వెళ్తామని అన్నారు, వార్డులోని ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చి దిద్దుతామని, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వార్డ్ కౌన్సిలర్, కోరబోయిన సరస్వతికి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, పట్లోళ్ల ప్రవీణ, నాగరాజు (నానీ నాయకులు ఉలువల శ్రీనివాస్,దుర్గేష్, మల్లేష్, భీమ్ రాజ్, కడల మల్లేశం, సయ్య కార్తీక్, అల్లే రాకేష్, మున్సిపల్ అధికారులు, నాగులపల్లి అంజయ్య, మహేందర్,వర్షిని, తదితరులు పాల్గొన్నారు.....

# ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇళ్ల కూల్చివేత దారుణం

**బాధితులకు బీజేపీ అండగా ఉంటుందిబిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం)** ఖమ్మం పేదల సంక్షేమమే ధ్యేయమని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ అసలు స్వరూపం ఖమ్మం నగరంలో బయటపడిందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో తలదాచుకుంటున్న భూదాన్ నిర్వాసితులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు కలసి పరామర్శించారు. వారి దీనస్థితిని చూసి చలించిపోయిన నాయకులు , బాధితుల బాధలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలను ఇలా అర్ధాంతరంగా గెంటివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కష్టకాలంలో భారతీయ జనతా పార్టీ వారికి పూర్తి అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఆయన బాధితులకు కొండంత భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలు గత 14 సంవత్సరాలుగా భూదాన్ కాలనీలో నివాసం ఉంటున్న ఇళ్లను, వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా రాత్రికి రాత్రే అధికారులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం దారుణమైన విషయం అన్నారు. కారుణ్యం లేకుండా చేసిన ఈ అమానుష చర్యతో పసిపిల్లలు, వృద్ధులతో సహా వందలాది మంది అభాగ్యులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు పద్నాలుగేళ్లుగా ఒకే చోట స్థిరపడి, రోజువారీ కూలి చేసుకుంటూ బతుకుతున్న వారిని కనీస మానవత్వం లేకుండా ఎలా గెంటివేస్తారని



ఆయన ప్రశ్నించారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిన ప్రభుత్వమే, ఉన్న ఆ కాస్త గూడును లాక్కోవడం దారుణమన్నారు. ఆక్రమణల పేరుతో ఇళ్లు కూల్చేముందు వారికి కనీస పునరావాసం కల్పించాలన్న సోయి అధికారులకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణమే ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడంతో పాటు, ఏమాత్రం జాప్యం చేయకుండా అసలైన నిరుపేదలకు పక్కా గృహాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, వాస్తవంగా ఇళ్లు కోల్పోయిన అసలైన పేదలందరికీ వంద శాతం న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నున్నా రవికుమార్, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, వీరవల్లి రాజేష్, వీరంరాజు, విజయరాజు, గడిల నరేష్ వాకదాని రామకృష్ణ శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ

మేడ్చల్ ? మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 25:బుధవారం నుండి మొదలైన ఇంటర్మీడియెట్ పరీక్షలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మొదటిరోజు సెకండ్ ల్యాంగ్వేజ్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు జిల్లా మొత్తంగా 70268 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండాగా, 68169 మంది విద్యార్థులు హాజరయ్యారని, 2099 మంది విద్యార్థులు గైరుహాజరైనారని తెలిపారు. ఏలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా మొత్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగిందని వివరించారు.

## పంటల సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్ మండలం కూసంగి గ్రామంలో, రైతు సంఘం సీఈఓ వెంకటేశం, పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని, నిర్వహించారు, (ఐసిఐసిఐ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రైతు సంఘ సభ్యులకు, హార్వెస్టర్, బేలర్, ట్రాక్టర్ ను, ఉచితంగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, హాజరైన వ్యవసాయ అధికారి, రాంప్రసాద్ మాట్లాడుతూ, రైతులు కలిసి ఉంటే సంఘం బలోపేతానికి, ఫౌండర్లు ముందుకు వస్తారని అన్నారు, వంటల సాగు పై పూర్తి అవగాహన కలిగి ఉండి, చిరుధాన్యాలు సాగు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో( ఐ సి ఎం ఆర్ - ఐఐఎంఆర్) ప్రిన్సిపల్ సైంటిస్టు, శ్రీనివాస బాబు, సీనియర్ సైంటిస్టు సంగప్ప, రీసెర్చ్ అసోసియేట్ రఫీ, ఐసిఐసిఐ డెవలప్మెంట్ అధికారి, శ్రీలత, సిసిట్ల, రైతు సంఘం అధ్యక్షులు మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.....

# వెలుగుమట్ల బాధితులకు బాసటగా కేటీఆర్..

**రేపు ఖమ్మం పర్యటనఖమ్మం వెలుగుమట్లలో ప్రభుత్వ విధ్వంసం..**
**బాధితులను పరామర్శించనున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**
**పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్**
**కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో దమనకాండ**
**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం.**
**.ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్**



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం)** ఖమ్మం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని బిఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా విమర్శించింది. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడింది. లగచర్లలో గిరిజన సోదరుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులను, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణా రహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. "రేవంత్ అంకుల్.. మంచి చేస్తారని ఓటు వేస్తే మా ఇళ్లు కూల్చారు" అని చిన్న పిల్లలు ఏడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం జాలి కలగడం లేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల గ్రామంలో జరిగిన ఘటన అత్యంత అమానుషం. భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. కోర్టులో స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించేలా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారు. వెలుగుమట్ల బాధితులను పరామర్శించి, ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని స్వయంగా పరిశీలిస్తారు.వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, బాధితులకు అండగా నిలవాలని పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు తాతా ప్రసాద్, హనుమంతరావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మంచా నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు



## శ్రీనగర్ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థుల 10 వతరగతి వీడ్కోలు కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన డా.కూరపాటి ప్రదీప్ కుమార్








**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక పిల్లల ఆటపాటలు కేరింతలతో గురువుల ఆశీస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డా.కూరపాటి ప్రదీప్ కుమార్ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు మరియు కొండా కష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు వేడుకను ప్రారంభించారు ఈ వేడుకలో డా.కూరపాటి మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతిలో తల్లిదండ్రులు గురువుల పాత్ర చాలా గొప్పదని తెలియజేస్తూ వారిని నిత్యం గౌరవించాలంటూ చదువుతోపాటు ఆటల మీద కూడా శ్రద్ధ పెట్టాలని ఆకాంక్షించారు ప్రతి ఒక్కరు సిన్సియారిటీ సోషల్ సర్వీస్ అల మార్చుకొని సామాజిక బాధ్యతను కలిగి గెలుపు కొరకు నిరంతరం ప్రయత్నం చేయాలని పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు విద్యార్థుల పట్ల అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భావి సమాజాన్ని నిర్మిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల ఎదుగుదల ధ్యేయంగా పనిచేస్తున్న రెజొనెన్స్ మేనేజ్‌మెంట్‌ను పూర్వకంగా అభినందిస్తున్నాను అనితెలియజేశారు ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అంటూ 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో అత్యధిక మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించాలంటూ ఆశీర్వదించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థి సోషల్ మీడియాకు దూరంగా ఉండి పుస్తకపఠనాన్ని అలవాటు చేసుకుని జ్ఞానాన్ని పొందాలని తెలియజేశారు. 10వ తరగతి విద్యార్థులను చక్కటి ప్రణాళికలతో పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. విద్యార్థులు నిబద్ధత, క్రమశిక్షణ, అవగాహన, చిత్తశుద్ధి మరియు సృజనాత్మకత వంటి నైపుణ్యాలను కలిగి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ 10వ తరగతిలో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో పాటు స్టేట్ ర్యాంక్ సాధించాలని కోరుకుంటూ విద్యార్థులను ఆశీర్వదించి అందరికి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేసారు స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారిని ఆశీర్వదించారు ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు

# ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 25**:బుధవారం నుండి మొదలైన ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి.శామీర్ పేట్ మండలంలోని తూంకుంటలోని సాయితేజ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ, ఉప్పర్ పల్లిలోని ఎక్సెలెన్సియా జూనియర్ కాలేజీలలో జరుగుతున్న ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్ష వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ఉన్నాయా అని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంత మంది పరీక్ష వ్రాసే విద్యార్థులు ఉన్నారని, అందులో గైరుహాజరు ఎంతమంది అని అడిగి తెలుసుకున్నారు. సిసి కెమెరాలు పని చేస్తున్నాయా అని పరిశీలించి, సిసి కెమెరాల డిస్ ప్లే రూం నుండి ప్రతి పరీక్ష గదిని పరిశీలించారు. పరీక్షా పత్రాలను ఏ సమయానికి ఓపెన్ చేసారని, పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతించారా అని కాలేజీ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్, శామీర్ పేట్ మండల తహాసీల్దారు సుచరిత, తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రజాబలం ఫిబ్రవరి 25 యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామ శివారులో దేవి నా కుల మత్రి దేవాలయంలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జాతీయ ఎస్టి కమిషన్ నెంబర్ హుస్సేన్ నాయక్ ముందుగా జయంతి వేడుకలు సందర్భంగా భోగి బండార్ కార్యక్రమం నిర్వహించి సభా కార్యక్రమాలు పాల్గొని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడిన





మహానీయుడు గిరిజనులను అహింస వైపు నడిపించిన మహనీయుడు సేవ సత్యం సమానత్వం విలువలను బోధిస్తూ బంజారాల ఐక్యతకు సేవాలాల్ కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆర్డీవోలు కృష్ణారెడ్డి ఆర్డీఓ నాగిరెడ్డి తాసిల్దార్ గణేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులు గుల్లపల్లి భరత్ గౌడ్ మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోగానా బారిన పడ్డ వీధి కుక్కలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**ప్రజాబలం దినపత్రిక వేములవాడ ప్రతినిధి ఫిబ్రవరి -25**వేములవాడ పట్టణంలోని వీధి కుక్కలు రోగానా బారిన పడుతున్న మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. రోగానా భారిన పడ్డ వీధి కుక్కలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. నూతన పాలకవర్గం ఏర్పాటు అయినా ఎక్కడి గొంగళి అక్కడనే అన్నట్టు ప్రజలు భావిస్తున్నారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజలు రోగాన బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని వెంటనే రోగాల భారిన పడ్డ వీధి కుక్కలపై సమర శంఖం పూరించి మున్సిపల్ పరిధి నుంచి తరలించాలని ప్రజలకు విషజ్వరాలు, రేబిస్, భారిన పడకుండా అనారోగ్య పాలు కాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# రజక కుటుంబం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

## పుల్కల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మ్యాతరి బాలరాజు, డిమాండ్ చేస్తున్నారు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 25 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** పుల్కల్ మండలం కర్నూలు జిల్లా, కుమ్మెర గ్రామంలో రజక కుటుంబం పై దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందిన ఘటనపై సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం రజక సంఘం ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమం నిర్వహించారు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, ఏదైతే బహుజనుల మీద దళితుల,మీద గిరిజనుల, మీద బీసీల,మీద దాడులు జరుగుతున్నాయి, తెలంగాణ ప్రభుత్వం చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్న దాన్ని ఈరోజు ఖండిస్తున్నాం, ఏదైతే ఆ యొక్క చిన్న పిల్లను, ఈ అమ్మాయి తో మల్లన్న గుడిలో దర్శనానికి వెళితే, పాపను చూపిస్తున్నప్పుడు ఆ పాపను చూస్తూ కాలుతో తన్నితే, ఆ పాపను హత్య చేసినటువంటి ఎవరైతే ఉన్నారో, తుకారం శ్రీనివాస్ రెడ్డి, ఉన్నడో దౌర్జన్యం చేసి అగ్రకులాపాలనకు భావిస్తున్నాను, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బలహీన వర్గాలతో ఓట్లతో అధికారంలోకి వచ్చిన వాళ్ల, ఓట్లు తీసుకోవడానికి మాత్రమేనా మరి ఆ వర్గాల మీద దాడులు జరిగినప్పుడు ఆ పసిపిల్లలను హత్య చేసినటువంటి వారిని పట్టించుకోకుండా, అరెస్టు చేయకుండా ఏదైతే ఆ కుటుంబంలో అన్యాయం జరిగిందో, ఏ కుటుంబంలో పసిపిల్ల చనిపోయిందో, ఆ కుటుంబం మీదనే కేసు పెట్టి వాళ్లను హింసించడం ఉందో దుర్మార్గమైనటువంటి పాలన దుస్తుల పాలన కాబట్టి మేము ఏదైతే చెబుతున్నాము సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేయకముందే వాళ్లపై చర్యలు తీసుకొని,వెంటనే వాళ్లను అరెస్టు చేయాలి, ఆ యొక్క కుటుంబానికి న్యాయం చేయాలి, పసిపిల్లను కోల్పోయిన కుటుంబం ఉందో, వారికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి, ఈ సందర్భంగా మేము డిమాండ్ చేస్తా ఉన్నాం, సంగారెడ్డిలో దళితులు బీసీలు గిరిజనులు బహుజనులు అందరూ కలసి పెద్ద ఎత్తున సంగారెడ్డిలో నిరసన చేస్తామన్నారు,ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు వెంకటేశం, సెక్రటరీ దత్తు, యూత్ అధ్యక్షులు ప్రసాద్, అధ్యక్షులు కృష్ణ,దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్లె సంజీవయ్య, పుల్కల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మ్యాతరీ బాల్ రాజ్, నాయకులు వేణుగోపాల్, తలారి అంజయ్య,మరి లింగయ్య నందు ఇందూరి మోహన్,ఎర్రోళ్ల పోచయ్య, బోయిని శ్రీనివాస్ మద్దికుంట ప్రభాకర్, రాజు పాండు, శేషాద్రి కరుణాకర్, కొనదొడ్డి ప్రభు మల్లేశం, భూమయ్య, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.....




## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25, (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు వచ్చే నెల (మార్చి) 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించ నున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ఆయా పరిధిలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ డీఓలు పరీక్ష కేంద్రాలను ముందస్తుగా పరిశీలించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు.సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, డీటీఓ నవీన్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్య, అధికారులతో కలిసి సమీక్ష



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -25 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో బుధవారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి ఆరోగ్య చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై యువత, విద్యార్థులకు ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాబురావు టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరణ.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 25**తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఎలాంటి షరతులు లేకుండా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాబురావు అన్నారు. బుధవారం రోజున జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో డైరీ ఆవిష్కరణ అనంతరం బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టు సంఘం ఏదైనా ఉందంటే ఫెడరేషన్ మాత్రమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు ఎలాంటి షరతులు పెట్టకుండా వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ అక్రిడేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, నాగపురి రాజు, దొడ్డే రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,డిప్యూటీ మేయర్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్,డిప్యూటీ మేయర్ లుగా ఎన్నికైన ధరణి మధుకర్,సల్ల రమ్య బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షల కార్యాచరణ ఖరారు జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 : 10వ తరగతి వార్షిక పరీక్షల కార్యచరణ ఖరారు అయిందని జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి 11 గం? ల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com